బార్బర్ షాపులు, మద్యం దుకాణాలకు నో పర్మిషన్

కేంద్ర కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం తాజా మార్గదర్శకాల మేరకు కొన్ని షాపులు తెరుచు కునేందుకు వెసలుబాటు కల్పించింది. అయితే ఇందులో కొన్నింటికి అసలు పర్మిషన్ ఇవ్వలేదు. ఈ అంశంపై కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాత్సవ్ మరింత స్పష్టత ఇచ్చారు. తాము ఇచ్చిన ఆదేశాలు కేవలం వస్తువులను అమ్మే షాపుల గురించి మాత్రమే అని అన్నారు. హెయిర్ సెలూన్లు, బార్బర్ షాపులు సర్వీస్ చేసినా.. వారికి ప్రస్తుతం ఎటువంటి సడలింపు లేదన్నారు. కట్టింగ్ షాపులు, సెలూన్లు ఓపెన్ చేసేందుకు ఇంకా ఆదేశాలు ఇవ్వలేదన్నారు. మద్యం దుకాణాలు కూడా ఓపెన్ చేయాలని ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు. కొత్త ఆదేశాల ప్రకారం రెస్టారెంట్లు కూడా తెరవడానికి వీలు లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని షాపులు తెరుచుకోవచ్చు అని తెలిపారు. షాపింగ్ మాల్స్ మాత్రం తెరవడానికి వీలులేదు. ఇక పట్టన ప్రాంతాల్లో, కంటైన్మెంట్ జోన్లను మినహాయిస్తే, మిగితా ప్రాంతాల్లో షాపులు తెరుచుకునే అవకాశం కల్పించామన్నారు.

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 26-4-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 235 పేజీలు: 4 వెల: రూ.1/-

కరోనాను ఎదుర్కొనేందుకు అన్ని రాష్ట్రాలు తీవ్ర కృషి

దేశంలో 60శాతం కరోనా కేసులకు మర్కజ్ మరకలు
అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ పోర్టల్ ప్రారంభం
ఫోన్‌చేస్తే అత్యసవర సేవలు అందుతాయన్న కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరోనాను ఎదుర్కొనేందుకు అంకిత భావంతో పని చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కొన్ని నగరాలు, పట్టణాల్లో పాజిటివ్ కేసులు అధికంగా నమోదవుతున్నాయన్నారు. ఇందుకు కారణం మర్కజ్ ప్రార్థనలు చేసిన సభ్యులేనన్నారు. వారంతా తెలంగాణతో పాటు.. దేశంలోని అన్ని రాష్ట్రాలకు వెళ్లారన్నారు. దేశంలో 60శాతం కరోనా కేసులు మర్కజ్‌కు వెళ్లి వచ్చినవారివేనన్నారు. కేంద్ర అధికారుల బృందాన్ని ప్రభుత్వం పంపించిందని.. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించడం.. సలహాలిచ్చేందుకు ఈ బృందం పని చేస్తుందని కిషన్‌రెడ్డి తెలిపారు.

అయితే ఎమర్జెన్సీ కేసులు పూర్తిగా తగ్గిపోయాయని.. ఇది విచిత్రమైన పరిస్థితి అన్నారు. ఏదైనా జబ్బు వస్తే ఎక్కడికి వెళ్లాలో కూడా అర్థం కాని పరిస్థితి అన్నారు. ఇలాంటి వారిని ఆదుకోవాల్సిన పని ఉందన్నారు. ఆరోగ్య సేతు యాప్‌లో ఆరోగ్య వివరాలు పొందుపరిస్తే... తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెబుతుందన్నారు. అందరూ ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే మీ చుట్టూ ఉన్న వారికి కరోనా ఉంటే అలర్ట్ చేస్తుందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. చాలా మంది డాక్టర్లు ప్రజలకు సేవలందిస్తామని ముందుకు వచ్చారన్నారు. ఒత్తిడిలో ఉన్న ప్రజాసేవకు ముందుకు వచ్చిన వారికి అభినందనలు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సేవకులు ఉంటారని.. ఏదైనా అనారోగ్యంతో బాధ పడుతుంటే సంబంధిత డాక్టర్లకు ఫోన్ చేసి మెడికల్ అసిస్టెన్స్ తీసుకోవచ్చున్నారు. అన్ని విభాగాల డాక్టర్లు ఇందులో ఉన్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. వృద్ధులు.. మహిళలు.. దివ్యాంగుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. లాక్‌డౌన్ సమయంలో ఈ డాక్టర్ల సేవలను వినియోగించుకోవాలన్నారు. దివ్యాంగులు.. వృద్ధులకు ఇంటికే మెడిసిన్ తెచ్చిస్తారని వెల్లడించారు. ప్రజలు లాక్‌డౌన్‌కు సహకరించడం లేదన్నారు. దీంతో కొద్దిగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రజలు ఏ సేవ చేసేందుకు ముందుకు వచ్చినా సోషల్ డిస్టెన్స్ మెయింటైన్ చేయాలన్నారు. అందరికీ మనం అండగా ఉన్నామన్న భరోసా ఇవ్వాలని కిషన్‌రెడ్డి సూచించారు. ఇదిలావుంటే తన నియోజకవర్గ ప్రజలకు అత్యవసర సేవలకు గాను నగరంలోని బీజేపీ కార్యాలయంలో మెడికల్ పోర్టల్ ను కిషన్‌రెడ్డి ఢిల్లీ నుంచి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. కరోనా నేపథ్యంలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు ఈ పోర్టల్ ద్వారా అత్యవసర వైద్య సేవలను అందించనున్నారు. అనారోగ్యానికి గురైతే ఎక్కడికి వెళ్లాలో కూడా తెలియని పరిస్థితి. ఇలాంటి వారిని ఆదుకోవాల్సిన అవసరముందన్నారు. పేదలను వైద్య పరంగా ఆదుకునేందుకు డాక్టర్ల బృందంతో మాట్లాడి ప్రతి నియోజకవర్గంలో వారికి సేవలందించేందుకం సిద్ధంగా ఉన్నాం. ప్రతి అసెంబ్లీలో నియోజకవర్గంలో సేవకులు ఉంటారు. ఏదైనా అనారోగ్యంతో బాధ పడుతుంటే సంబంధిత డాక్టర్లకు ఫోన్ చేస్తే వైద్య సహాయం అందిస్తారు. అన్ని విభాగాల డాక్టర్లు ఇందులో ఉన్నారు. హైదరాబాద్ పరిధిలో ఒక్కో డాక్టర్ కు ఇద్దరు బీజేపీ కార్యకర్తలు అసిస్టెంట్‌లు గా ఉంటారు. ఈ కార్యక్రమం వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకోసం ఏర్పాటు చేశాం కాబట్టి వారికే మొదటి ప్రాధాన్యం ఉంటుంది. లాక్డౌన్ సమయంలో ఈ డాక్టర్ల సేవలను వినియోగించుకోవాలి. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటికే తమ సహాయకులు మెడిసిన్ తెచ్చిస్తారని కిషన్ రెడ్డి అన్నారు అందరికీ మనం అండగా ఉన్నామన్న భరోసానివ్వాలని చెప్పారు. హెల్త్ ఎమర్జెన్సీ ఉన్నవారు తమ హెల్ప్ లైన్ నంబర్ 9959261273 కి కాల్ చేయొచ్చని లేదా వెబ్ సైట్ లో లాగిన్ అయి జబ్బు వివరాలు డాక్టర్స్ కు వివరించవచ్చున్నారు. ఈ మెడికల్ పోర్టల్ ప్రారంభానికి బీజేపీ నేతలు ప్రకాష్ రెడ్డి, గౌతమ్ రావు, అజయ్, డాక్టర్లు సురేష్ గౌడ్, జిగ్నేశ్ గోకాని హాజరయ్యారు.

మహారాష్ట్రలో ఆగని కరోనా విజృంభణ

394 కొత్త కేసులు నమోదు కాగా..18 మంది మృతి

ముంబై,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకీ భారీగా పెరిగిపోతోంది. గడచిన 24 గంటల్లో 394 కొత్త కేసులు నమోదు కాగా..18 మంది మరణించారు. దీంతో మహారాష్ట్రలో మొత్తం కేసుల సంఖ్య 6817కు చేరగా మృతుల సంఖ్య 301కు పెరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. దేశంలో ఎక్కువ కేసులున్నది మహారాష్ట్రలోనే కావడం గమనార్హం.

రాష్ట్రంలో ఇప్పటివరకు 301 మంది మరణించారు. గత 24 గంటల్లో మృతిచెందిన 18 మందిలో ముంబైకి చెందినవారు 11 మంది ఉండగా, ఐదుగురు పుణె, ఇద్దరు నాసిక్‌కు చెందినవారు ఉన్నారు. ఈ ప్రాణాంతక వైరస్ వల్ల ఇప్పటివరకు ముంబైలో 178 మంది మరణించగా, పుణె పట్టణంలో 63 మంది, పుణె జిల్లాలో 67 మంది మృతిచెందారు.

సీఎం సహాయనిధికి విరాళాల వెల్లువ

హైదరాబాద్, ఏప్రిల్25: కరోనా వైరస్ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మద్దతుగా విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి సహాయనిధికి శనివారం పలువురు విరాళాలు అందించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు కూడా తమవంతు సహాయం అందించారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ ఘంటా చక్రపాణి, సభ్యులు కలిసి సీఎం సహాయనిధికి రూ.1.25లక్షల విరాళం చెక్కును మంత్రి కేటీఆర్‌కు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు పలు సంస్థల ప్రతినిధులు కూడా కేటీఆర్‌ను కలిసి విరాళం చెక్కులను అందించారు.

మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ సంస్థ రూ.1.50కోట్ల విలువైన శానిటైజర్లు, మాస్క్‌లను అందించింది. హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ సంస్థ రూ.48లక్షల విలువగల 200 హోండా హై ప్రెషర్ బ్యాక్‌ప్యాక్ స్ప్రేయర్స్‌ను విరాళంగా అందజేసింది. వీటి సాయంతో బహిరంగ ప్రదేశాల్లో క్రిమిసంహారక మందులను పిచికారీ చేయొచ్చు. రూ.73లక్షల విలువైన 5000 శానిటైజర్లు, నాలుగు లక్షల మాస్క్‌లను ఈస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రభుత్వానికి అందించినందుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

లాక్‌డౌన్‌తో కుటుంబాలతో గడుపుతున్న నేతలు

మనవరాలుతో టెన్నిస్ ఆడిన ఎర్రబెల్లి

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రముఖులంతా వారి వారిఇండ్లలోనే కాలక్షేపం చేస్తున్నారు. కొందరు ఇంట్లో రక రకాల పనులు చేస్తూ మరికొందరికి ఛాలెంజ్‌లు విసురుతున్నారు. ఇక రాజకీయ నాయకులైతే ఇంట్లో ఉండడం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశంతో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు తమ శాఖల అధికారులతో సమావేశాలు, తమ నియోజక వర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, కరోనా వైరస్ పై అవగాహనా కార్యక్రమాలు, నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ వంటి కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు. నిత్యం ఎంతో బిజీగా ఉంటూనే కాసింత సమయం చిక్కితే చాలు కుటుంబానికే వెచ్చిస్తున్నారు. అలా గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గతకొన్ని రోజులుగా బిజీగా ఉన్నారు. కొంత సమయం చిక్కడంతో హైదరాబాద్‌లోని తన ఇంట్లో మనుమరాలు తన్వితో కలిసి టేబుల్ టెన్నిస్ ఆడుతూ కనిపించారు. ఎప్పుడూ మీటింగ్‌లు, మైకులు పట్టుకునే చేతికి టేబుల్‌టెన్నిస్‌బ్యాట్ వచ్చింది. నిత్యం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు ప్రతిగా స్పందిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే లా కృషి చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కొంత సమయం చిక్కడంతో ఇంట్లోనే మనుమరాలితో టెన్నిస్ ఆడుతూ కనిపించారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ లాక్‌డౌన్‌లో సమయం చిక్కతేచాలు కుటుంబ సభ్యులతో గడుపుతున్నానని చెప్పారు. కాలక్షేపం కోసం మనుమరాలితో టేబుల్ టెన్నిస్ ఆడుతున్నట్టు తెలిపారు. ఎప్పుడూ లేనిది లాక్‌డౌన్‌లోనే ఇంటి సభ్యులతో గడిపే అవకాశం ఎక్కువ వచ్చింది. ప్రజలు కూడా కరోనా మహమ్మారి బారిన పడకుండా స్వీయ నియంత్రణ పాటిస్తూ ఇంట్లోనే ఉండాలని అన్నారు

లాక్‌డౌన్ నుంచి కొతంమేర ఉపశమనం

నిత్యాసవర సరుకు అమ్మకాలకు అనుమతి
తాజాగా కేంద్రం మార్గదర్శకాలు జారీ

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్‌ను నుంచి ప్రజలకు కొంతమేర ఉపశమనం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం ఆంక్షల నుంచి మరికొన్ని సడలింపులను ఇచ్చింది. నిత్యావసరాల్లో భాగంగా ప్రజలకు అవసరమైన గూడ్స్ సరఫరకు కేంద్రం అనుమతినిచ్చింది. అలాగే నాన్ హాట్‌స్పాట్ ఏరియాలోని మున్సిపాలిటీ పరిధిలో గల దుకాణాలను కూడా తెరుచుకోవచ్చిన సూచించింది. అయితే ఇదంతా కూడా సామాజాకి దూరం పాటిస్తూనే కొనసాగించాలని తెలిపింది. ముఖాలకు మాస్క్‌లు, శానిటైజర్లు, సామాజిక దూరం తప్పనిసరి పాటించాలని పేర్కొంది. కాగా లాక్‌డౌన్ కారణంగా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకుండా ఉండేందుకు కేంద్ర ఇప్పటికే పలు చర్యలకు ఉపక్రమించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగానే పలు షాపులకు అనుమతి ఇచ్చింది. మున్సిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల పరిమితిలో ఉన్న మార్కెట్ సముదాయాలపై మాత్రం ఆంక్షలు కొనసాగనున్నాయి. ఈ మేరకు కేంద్ర హోంశాఖ శుక్రవారం అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే తెరుచుకునే షాపులకు మాత్రం షరతులు కూడా విధించింది. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌లో రిజిస్టర్ అయిన షాపులు మాత్రమే తెరవాలని తెలిపింది. హాట్ స్పాట్, కంటైన్‌మెంట్ జోన్లు ఉన్న చోటమాత్రం ఏషాపులూ తెరవడానికి వీలేద్దని కేంద్ర విడుదల చేసిన జీవో పేర్కొంది. కాగా ఇప్పటి వరకు కిరాణా దుకాణాలు, నిత్యవసర, అత్యవసర, మందుల, ఫార్మసీలకు మాత్రమే అనుమతి ఉంది. తాజా సడలింపులతో స్టేషనరీ, బ్యూటీ సెలూన్స్, డ్రైక్లీనర్స్, ఎలక్ట్రికల్ స్టోర్స్ తెరుచుకోవచ్చు. అయితే ఇవన్నీ ఆయా రాష్ట్రా ప్రభుత్వాల అనుమతితో మాత్రమే జరగాలని కేంద్ర స్పష్టం చేసింది. మరోవైపు దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్ మాత్రం తెరవడానికి వీల్లేదు. మరికొంతకాలంపాటు వీటిపై ఆంక్షలు కొనసాగనున్నాయి. అయితే తెరుచుకోబడిన ఆయా షాపుల్లో కేవలం 50శాతం మంది సిబ్బంధి మాత్రమే విధులు నిర్వర్తించేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని కేంద్రం సూచించిందిఆంక్షల సడలింపు సరికాదు

దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ అమలవుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన సడలింపులపై ఢిల్లీ ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు కరోనా వ్యాప్తి చెందుతుంటే ఆంక్షలు సడలిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం సరైనదికాదని అభిప్రాయపడింది. ఢిల్లీలో వైరస్ వ్యాప్తి ఇంకా అదుపులోకి రానందున దుకాణాలను తెరిచే ప్రసక్తేలేదని స్పష్టం చేసింది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను విపత్తు నిర్వహణ సంస్థ పరిశీలించిన అనంతరం సడలింపులపై తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఓ సీనియర్ అధికారి లాక్‌డౌన్ ఆంక్షల సడలింపుపై స్పందించారు. సడలింపులపై ఏప్రిల్ 27న సమీక్ష జరిపి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాగా దేశ రాజధానిలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఇపట్పి వరకు కేసుల సంఖ్య 2,514కి చేరింది. కాగా నాన్ హాట్‌స్పాట్ ఏరియాలోని మున్సిపాలిటీ పరిధిలో గల దుకాణాలను తెరవబడతాయని కేంద్ర ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్‌పై మరికొంతకాలం పాటు ఆంక్షలు కొనసాగనున్నాయి.

బ్రెజిల్‌ను వణికిస్తున్న కరోనా

కనననాలకు నోచుకోని శవాలు
ప్రమాదకరంగా మారుతున్న పరిస్థితులు

రియోడి జనీరో,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): లాటిన్ అమెరికాలో అతిపెద్ద దేశమైన బ్రెజిల్‌లో కరోనా మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం అక్కడ నమోదైన అధికారిక కేసుల సంఖ్య 52,995 కాగా, మృతుల సంఖ్య 3600కు చేరుకుంది. గురువారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 3700 కొత్త కేసులు నమోదుకాగా, 400 మంది మరణించారని అధికారులు స్పష్టంచేశారు. శుక్రవారం కూడా ఆ సంఖ్యలు మరింత పెరిగాయని తెలుస్తోంది. బ్రెజిల్‌లో కరోనా నిర్ధారణ పరీక్షలు తక్కువగా నిర్వహించడంతో అక్కడ వైరస్ సోకిన వారి సంఖ్య మరింత ఎక్కువే ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు నమోదవుతున్న మరణాలన్నీ గడిచిన రెండు వారాల కేసులని సావోపాలో యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు చెప్పారు. ప్రస్తుతం నమోదైన కేసుల కంటే ఇంకా ఎక్కువే ఉంటాయని ఆ ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు. కాగా, బ్రెజిల్‌లో రోజుకు 6700 పరీక్షలు జరిపే సామర్థ్యముందని ఈ నెల ఆరంభంలో అక్కడి వైద్యశాఖ అధికారులు పేర్కొన్నారు. ఒకవేళ పరిస్థితి చేయిదాటిపోతే రోజుకు 40 వేల పరీక్షలు చేయాల్సి వస్తుందని అంచనా వేశారు. మరోవైపు తమ ల్యాబ్‌ల్లో నిరంతరంగా కరోనా నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని, అయినా వైరస్‌ను ఎదుర్కోవాలంటే ఇంకా పెద్ద సంఖ్యలో పరీక్షలు నిర్వహించాలని డిసీజ్ స్పెషలిస్టులు పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడా దేశంలో కరోనా వైరస్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే అక్కడ కొత్త కేసులను చేర్చుకోలేమని దేశవ్యాప్తంగా పలు ఆస్పత్రులు చేతులేత్తేశాయి. దీంతో శవాగారాలు, శ్మశాన వాటికలు నిండిపోతున్నాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రియోడిజెనీరో నగరంతో పాటు మరో నాలుగు ప్రధాన నగరాల్లో ఇప్పటికే అన్ని ఆస్పత్రులు కరోనా పేషంట్లతో నిండిపోయాయి. దీంతో కొత్తవారిని చేర్చుకోలేమని అక్కడి వైద్య సిబ్బంది తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో బ్రెజిల్‌లో అధికారికంగా నమోదైన కరోనా కేసుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని నిపుణులు అనుమానిస్తున్నారు. మరోవైపు దేశంలో కరోనా వైరస్ తీవ్రత పెరుగుతున్నా ఆ దేశ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో తేలిగ్గా తీసుకోవడం ఆందోళనకరంగా మారింది. ఈ మహమ్మారిని ఎదుర్కోడానికి సామాజిక దూరం పాటించాల్సిన అవసరం లేదని, బ్రెజిలియన్లలో అధిక ప్రమాదం ఉన్న వారిని మాత్రమే ఐసోలేట్ చేయాలని ఆయన సూచించారు. ఇక అమెజాన్ రాష్ట్రంలోని మానాస్ నగరంలో.. ఒక శ్మశానవాటికలో పెద్దఎత్తున గోతులు తవ్వి సామూహిక ఖననాలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అక్కడ పరిస్థితి ప్రమాదకరంగా ఉందని, మరణాలు అధికంగా సంభవిస్తున్నా యని చెప్పారు. రోజూ వంద మృతదేహాలను ఖననం చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే అనుమానిత కేసులన్నీ అధికారిక లెక్కల్లో కలపకపోవడం గమనార్హం. ప్రజలు తంతా ఈ వైరస్‌తో అప్రమత్తంగా ఉండాలని, అది ప్రాణాంతమైందని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితిల్లో ఆ దేశ అధ్యక్షుడు బోల్సోనారో గతవారం తన కేబినెట్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని తొలగించారు. కరోనా నివారణకు ప్రజలను అప్రమత్తం చేసినందుకు తొలగించడం గమనార్హం.

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే మిల్లర్లపై చర్యలు

బిజెపి నేతలు రాజకీయ విమర్శలు మానాలి
మద్దతు ధరలు ఇవ్వడం లేదని నిరూపంచగలరా
దమ్ముంటే కేంద్రంతో నిబంధనలు సడలించాలి
గన్నీ బ్యాగుల కొరత తీర్చాలి: పౌరసరఫరాల చైర్మన్

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే రైస్ మిల్లర్లను బ్లాక్ లిస్ట్‌లో పెడతామని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో తేమ, తాలు, లారీలు, రవాణ, మిల్లర్ల సమస్యలు ఉన్నాయన్నారు. విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని అనడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం దళారీలా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఎర్రమంజిల్ పౌరసరఫరాలభవన్‌లో శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రతి అంశాన్ని బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారన్నారు. కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదేవిధంగా కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో పంటలు పరిశీలించినట్లు చెప్పారు. 1152, 1156 రకాలు సాగు చేయడం వల్ల అగ్గితెగులు, మెడ విరుపు కనిపిస్తుందన్నారు. ఇప్పటి వరకు 215 ధాన్యం కొనుగోలు కేంద్రాలకుగాను 206 కేంద్రాలు తెరిచినట్లు తెలిపారు. బిజెపి నేత వ్యాఖ్యలు కళ్లుండీ చూడలేని కబోదిలా ఉన్నాయని, రైతులకు ఎందుకు మద్దతు ధర ఇవ్వడం లేదని ప్రశ్నించడం శోచనీయమన్నారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలే కాకుండా ఏ ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రాల్లో పండిన ధాన్యాన్నికొనుగోలు చేయడం లేదన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సకాలంలో నబ్బిడీలు ఇవ్వకపోవడం, భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) నుంచి బిల్లులు సరైన సమయంలో రాకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం పై ఆర్థిక భారం పడుతోందన్నారు. ఒక్కరబీసీజన్‌లోనే ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు 1000 కోట్ల వడ్డీభారం పడుతోందన్నారు. అయినా రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాలాక్‌డౌన్ వల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి క్లిష్ట పరిస్థితిలో ఉన్నా పౌరసరఫరాల సంస్థకు 25వేల కోట్లను సమకూర్చారని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. రబీలో ఇప్పటి వరకూ 1లక్ష 93వేల మంది రైతుల నుంచి 5139 కొనుగోలు కేంద్రాల ద్వారా రూ. 2,394 కోట్ల విలువ చేసే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేసినట్టు మారెడ్డి తెలిపారు. ఏ ఒక్కరైతును అడిగినా కనీస మద్దతు ధర వచ్చిందో రాలేదో చెబుతాడు. ఒక్క రైతుకైనా కనీస మద్దతు ధర రాలేదని నిరూపించ గలరా? అంటూ బిజెపినేతలకు సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వ నాణ్యత ప్రమాణాల ప్రకారమే ధాన్యం కొనుగోలు

కేరళలో కొత్తగా మరో మూడు కేసులు

రకివరీ రేటు పెరుగుతోందని ప్రభుత్వం వెల్లడి

తిరువనంతపురం,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): మొదటి కరోనా కేసు నమోదైన కేరళలో ఎంత వేగంగా వైరస్ విస్తరించిందో..అంతే వేగంగా తగ్గుముఖం పట్టింది. ప్రారంభంలో దేశంలోని రాష్ట్రాల్లో కేరళ ఫస్ట్ ప్లేస్‌లో కొనసాగింది. కాని ఆ తర్వాత చాలా వరకు కొత్త కేసులు పెద్దగా నమోదు కాలేదు. ఉన్న కేసుల్లోనే మెరుగైన వైద్య చికిత్స అందించి కోలుకునేలా చేశారు. కాగా గత మూడు రోజుల నుంచి కేసులు నమోదవుతున్నాయి. శనివారం మరో రెండు కొత్త కేసులు నమోదైనట్లు అక్కడి ప్రభుత్వం తెలిపింది. దీంతో కరోనావైరస్ కేసుల సంఖ్య 450 కి చేరింది. ఇక మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే ఈ రాష్ట్రంలో అత్యధికంగా రికవరీ రేటు ఉంది. వైరస్ భారిన పడిన 450 మందిలో 331 మంది కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. అంటే రికవరీ రేటు 73.5 శాతంగా ఉంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా కరోనా కారణంగా కేవలం ముగ్గురు మాత్రమే మరణించారు. ఇలా చూసుకున్నా 0.6 శాతమే.. ఎలా చూసినా కేరళ రాష్ట్రం కరోనాను ఎదుర్కోవడంలో దేశంలోని రాష్ట్రాలకంటే టాప్ ప్లేస్ లో ఉంది.

గాంధీ వైద్యుడికి ఓనర్ బెదరింపులు

హైదారాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): గాంధీ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఓ వైద్యురాలిని ఇల్లు ఖాళీ చేయాలంటూ హౌస్ ఓనర్ వేధింపులకు పాల్పడ్డాడు. అంతే కాకుండా ఆమెను అసభ్య పదజాలంతో దూషించటంతో డాక్టర్ స్విగ్దా పోలీసులను ఆశ్రయించారు. తన సామాగ్రి మొత్తం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లమని వేధిస్తూ ఉండటంతో కోఠిలోని కరోనా కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద మంత్రి ఈటెల రాజేందర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి ఈటెల ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు సమాచారం ఇచ్చారు.

ఓయూ డిగ్రీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ, పీజీ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల మొదటి, మూడో, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో ఉంచినట్లు ఆయన చెప్పారు. ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఇంగ్లీష్, ఆర్కియాలజీ, ఉర్దూ, పర్షియన్, ఫిలాసఫీ, మరాఠీ విభాగాల్లో ఎంఏ, ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్, ఎంకాం ప్రథమ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

రష్యాలో తగ్గని తీవ్రత..ఒక్కరోజులోనే 5,966 కేసులు

మాస్కో, ఏప్రిల్ 25: కరోనా మహమ్మారి దెబ్బకు రష్యా అతలాకుతలమవుతోంది. దేశంలో తొలి కరోనా కేసు నమోదైనప్పుడే..అప్రమత్తమై కరోనా కట్టడి చర్యలు తీసుకున్నప్పటికీ వైరస్ సోకుతున్న వారి సంఖ్య ప్రతిరోజు గణనీయంగా పెరుగుతోంది. శనివారం ఒక్కరోజే కొత్తగా 5,966 కేసులు నమోదు కావడంతో దేశంలో కరోనా బాధితుల సంఖ్య 74,588కు చేరింది. ఇప్పటి వరకు ఆదేశంలో 681 మంది ప్రాణాలు కోల్పోగా..6,250 మంది కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. గత వారం రోజుల

ఆధ్యాత్మికత అత్యంత కీలకమైనది. !

నేటినిజం
ఆదివారం 26-4-2020

భారతమాత నిత్యం సజీవ నేత్రం. ఒక ఊహకాదు. ఒక అలంకారం కానేకాదు. అశేష జనప్రవాహానికి చైతన్యరూపంతో ప్రభవించిన ఒక అద్భుతం. ఈ భారతదేశం అందించే ఆధ్యాత్మిక సహాయం కోసం, శాంతికోసం, కాంతి కోసం, ప్రపంచమంతా నిత్యం ఎదురుచూస్తుంది. ఈ సమయంలో భారతావని తన ఆధ్యాత్మిక వారసత్వ సంపదను కాపాడుకోవడంలో విఫలమవుతోందేమో అనిపిస్తోంది. ప్రపంచం ఒక ఊహాచిత్రం. ఇందులో మతాలు, జాతులు, కులాలు, ధనికపేదలు లాంటి ఎన్నో ఆంతర్యాలు ఉన్నా కలిసిఉండే విచిత్రం. హిందు ధర్మం ఒక పిడివాదం కాదు. ఒక మతం కాదు. తత్వ సూత్రాల సమాహారం కానేకాదు. కానీ ఒక జ్వాల. చిదంబర విశ్వజనీన మహిమాన్వితపు అల. భగవంతుని అస్థిత్వంలో అంకితం కావడానికి మానవాత్మను మానసికంగా సంసిద్ధం చేసే రహస్యం ఈ నేలకు తెలుసును. అన్ని మతాలను తనలో చేర్చుకుని విశ్వ జనీన మతం సొంతం. ఈ ప్రపంచం ఏమిటో చెప్పాలంటే ఒక్క మనసును పలకరిస్తేనే చాలు. ఏ అల్పభాగాన్ని విడదీయలేని ఉదాత్తధర్మం ఇది. అమృతత్వం అంటే ఏమిటో తెలిసిన మతం మననుంచి మృత్యువును పారద్రోలే మహిమాన్వితం. అయితే ఈ భూమికి కొన్ని బాధ్యతలున్నాయి. తనకు అప్పగించిన తేజస్సును ప్రపంచంపై వెదజల్లడానికి భారతదేశం మేలుకుంటోంది. మానవాళికోసం భారతావని దివ్య ఔన్నత్యాలవైపు ఎగబాకాలి. భారతీయ ప్రతిభకు ఆధ్యాత్మికత అత్యంత కీలకమైనది. సత్యం అనంతం అన్న భావన ఈ జాతికి నరనరాల్లో ఇమిడిఉంది. హేతువు పాలించిన యుగాల్లో అజ్ఞానం ఇమిడిపోయి శతాబ్దాల చరిత్రలో సైతం తన అంతర్‌దృష్టిని కోల్పోలేదు. ఈ జాతి బాహ్యమైన వెలుగులో జీవితాన్ని సర్వ సమగ్రంగా దర్శించలేమని భారతావని సృష్ట్యాదిలోనే గ్రహించింది. భౌతికత్వానికి అతీతంగా ఉన్నదానికి సంబంధించి సరైన శ్రేణితో నిలబడకపోతే పూర్తి పరమార్థం ఉండబోదన్న విషయం ఈ జాతికి తెలుసు అనేది మనకు తెలుసు. ఎందుకంటే ఈ ప్రపంచం ఎప్పటికీ అర్థంకాని ఒక ప్రణాళిక. మనిషికి సాధ్యం కాని, మనసుకు అక్కరలేని కీలక రహస్యాలు ఎన్నెన్నో అటు విశ్వంలోనూ, ఇటు మనిషిలోనూ ఉన్నాయి. కాకుంటే దృశ్యమానమైన, వాటి చుట్టూ అదృశ్యమైనదేదో ఆవరించి ఉంటుందని అతీంద్రియమైనదేదో చుట్టుకుని ఉంటుందని, పరిమితమైన ప్రపంచాన్ని ఆనుకునే ఉంటుందని భారతావనికి తెలియదా? తెలియకుంటే ఇంతటి ఆధ్యాత్మిక మహత్తు కలిగి ఉంటుందా? తాను ఉన్న స్థితినుంచి మరింత ప్రగాఢమైన వ్యక్తిత్వంగా మారవచ్చునని మనకు తెలుసని మనకే తెలియదు. అద్భుతాలు చేయగల అతీత మానవ శక్తి విశ్వాసాలు భారతజాతికి ఉన్నాయి. మానవాళి మధ్య భగవంతుడు కనిపించడు. ఎందుకంటే భగవంతునికి ప్రత్యేక రూపంలేదు. మనలోనే మనతోనే నిలిచిఉన్నాడు. మనచిరునవ్వులో, సేవలో, ఆలోచనలో, ప్రతి చోట ఇమిడిపోయి అవసరాన్ని అనుసరించి బయటకు వస్తూనే ఉంటాడు. భారతజాతికి అసలైన ఆదర్శం ఇదే! ఇది అరవిందులు దర్శించిన మాతృభూమి భారతి. నిరంతర జయంతి. మనకు నిజమైన శాంతి!! పెంపొందిస్తుంది! వోటు వేయడం జీవన రీతి కావాలి!! మొత్తం ప్రజలు భోజనం చేస్తున్నట్టుగా మొత్తం వయోజనులు వోట్లు వేయడం ప్రజాస్వామ్య పరిణతకు పరాకాష్ఠ ఇలా వంద శాతం



మద్యం, నాటుసారా విక్రయాలపై పోలీసుల ఉక్కుపాదం

లైసెన్స్‌ల రద్దుకు సిఫారసు కమీషనరేట్ వ్యాప్తంగా 11 కేసుల నమోదు

కరీంనగర్, ఏప్రిల్ 25(నేటినిజం ప్రతినిధి):కరోనా వైరస్‌వ్యాప్తి నేపథ్యంలో అమలవుతున్న లాక్‌డౌన్,కర్ఫ్యూ పరిస్థితుల్లో మద్యం అమ్మకాలు, నాటుసారా తయారు, విక్రయిస్తున్న వారిపై కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మద్యం,నాటుసారా విక్రయాలు జరుపుతున్నవారితోపాటుగా నాటుసారా ఉత్పత్తి చేస్తున్న కేంద్రాలపై దాడులను కొనసాగిస్తున్నారు.

నిబంధనలు ఉల్లఘించి మద్యం,నాటుసారా విక్రయాలు జరిపిన వారందరిపై కేసులను నమోదు చేయడంతోపాటు, మద్యం సరఫరా చేసిన దుకాణాల లైసెన్సుల రద్దుకు సిఫారసులు చేయడం జరుగుతున్నది. మద్యం విక్రయిస్తూ పట్టుబడిన వారినుండి వారు మద్యం ఎక్కడినుండి కొనుగోలు చేశారనే విషయాన్ని ఆరాతీస్తున్నారు. లాక్‌డౌన్ అమలులో మద్యానికి అలవాటుపడిన వారి బలహీనతలను ఆసరాచేసుకుని మూడునుండి నాలుగురెట్లు ఎక్కువధరలో అమ్ముతున్నారని అందుతున్న ఖచ్చితమైన సమాచారం మేరకు పోలీస్‌శాఖ విక్రయదారులపై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. లాక్‌డౌన్ అమలునాటి నుండి ఇప్పటి వరకు కమీషనరేట్‌వ్యాప్తంగా 11కేసులను నమోదు చేయడం జరిగింది. ఇందులో మద్యం విక్రయాలు జరిపిన వారిపై 09, నాటుసారా విక్రయాలు జరిపిన ఇద్దరిపై కేసులను నమోదు చేయడం జరిగింది. నాటుసారా విక్రయాలు, ఉత్పత్తులు జరిపిన కేంద్రాలపై దాడులను నిర్వహించి 11మంది నిందితులను ఎక్సైజ్‌శాఖ అధికారులకు అప్పగించడం జరిగింది. మద్యం విక్రయాలు జరిపిన 09కేసుల్లో 2,02,810రూపాయల మద్యం, నాటుసారాకు సంబంధించి నమోదుకాబడిన కేసుల్లో 330 రూపాయల విలువచేసే 05లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎక్సైజ్ అధికారులకు అప్పగించిన 11మంది నిందితుల వద్దనుండి 2600రూపాయల విలువచేసే 52లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నాటుసారా ఉత్పత్తికేంద్రాలపై దాడులు జరిపి వేలాదిరూపాయల విలువచేసే నల్లబెల్లం, పటిక, ఇతర ముడిపదార్థాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

మద్యం, నాటుసారా విక్రయాలు జరిపే వారిపై నిఘాకొనసాగుతోందని, వారికి చట్టపరంగా శిక్షలు పడేలా సాక్ష్యాలను స్వీకరించి న్యాయస్థానాలలో అప్పగిస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలు తమకు సమాచారం అందిస్తున్నారని, పోలీసులకు సమాచారం అందిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో భాగస్వాములవుతున్న వివిధ వర్గాలకు చెందిన ప్రజలను అభినందించారు. కమీషనరేట్ వ్యాప్తంగా ఇప్పటి వరకు సైదాపూర్, వీణవంక, కేశవపట్నం ప్రాంతాలలో నాటుసారా, ఇతర ప్రాంతాల్లో మద్యం విక్రయాలు జరిపిన వారిపై కేసులను నమోదు చేయడం జరిగిందని వివరించారు.

నాటుసారా ఉత్పత్తికేంద్రంపై పోలీసుల దాడి

శనివారం తెల్లవారుజాము సైదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గణపూర్ తండా శివారులో నాటుసారా ఉత్పత్తి అవుతున్నదని అందిన సమాచారం మేరకు ఎస్ఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా 05లీటర్ల నాటుసారా, 100లీటర్ల బెల్లపానకం, ఇతరముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా ఉత్పత్తి కేంద్రాన్ని నిర్వహిస్తున్న బానోత్ సంపత్(30)పై పోలీసులు కేసునమోదు చేశారు.

సమాచారం అందిన వెంటనే సదరుప్రాంతానికి చేరుకుని నాటుసారా ఉత్పత్తి కేంద్రంపై దాడి నిర్వహించిన ఎస్ఐ ప్రశాంత్, బ్లూకోల్ట్స్,పోలీస్‌స్టేషన్‌కు చెందిన పోలీసులను పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు.

యూపిలో జూన్30 వరకు సమావేశాలు రద్దు

లక్నో,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. జూన్ 30వ తేదీ వరకు ఎటువంటి సామూహిక సమావేశాలు నిర్వహించరాదు అని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో ఆయన ప్రభుత్వ అధికారులకు నియమావళి తెలియజేశారు. అయితే పరిస్థితులను అంచనా వేసిన తర్వాత.. తదుపరి నిర్ణయం ఉంటుందని సీఎం యోగి చెప్పారు. అంతకుముందు ఇవాళ ఉదయం సీఎం యోగి.. ఆ రాష్ట్రానికి చెందిన 11 కమిటీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. మొరాదాబాద్ హాస్పిటల్‌లో ఇవాళ ఓ కరోనా పేషెంట్ మృతిచెందాడు. వారణాసిలో స్టేషనరీ, ఎలక్ట్రిక్ షాపులను తెరిచారు.

ముందున్నది ముసళ్ల పండగ !

హైదరాబాద్, ఏప్రిల్ 25:ముందున్నది ముసళ్ల పండగ అన్న సామెతను కష్టకాంలో బాగా వాడుతుంటాం. కరోనాతో కష్టాలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో ఇకముందు మరిన్ని కష్టాలు తప్పవన్న హెచ్చరికలు వస్తున్నాయి. లాక్‌డౌన్ దేశవ్యాప్తంగా మే మూడున ముగుస్తున్నా కొన్ని రాష్ట్రాలు మే 7వరకు పొడిగించాయి. తెలంగాణ లో కూడా 7వరకు లాక్‌డౌన్ కొనసాగుతుంది. అయితే దీనిని పొడించే అవకాశం ఉందని, జూన్ మాసాంతం వరకు కొనసాగించే అవకాశం ఉందని బిజెపి నేతలే చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భవిష్యత్ ఎలా ఉంటుందో ఊహించుకోవడానికే కష్టంగా ఉంది. ఉద్యోగాలు ఊడుతున్నాయి. పనులు లేకుండా పోయాయి. నిత్యావసర వస్తువులకు కొదువ లేదంటున్నా...ఉత్పత్తి లేకపోవడం వల్ల వాటి పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేం. ధాన్యం కుప్పలుతెప్పలుగా వచ్చినా కొనడంలో ఇబ్బందులు.. రైతులను అనేక సమస్యలు వేధిస్తున్నాయి. సకాలంలో ఖాతాల్లో డబ్బులు పడడం లేదు. రాష్ట్రాలు డబ్బులు లేక జీతాలను కట్ చేసి ఇస్తున్నారు. అనేక పథకాలు ఆగిపోయాయి. కొందరికే బియ్యం, నిత్యావసరాలు అందు తున్నాయి. రేషన్ కార్డులు లేని వేలాదిమంది ఇంటికే పరిమితం అయినా..తమ గోడు చెప్పుకునే అవకాశం లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. ఆహారా పదార్థాలను అడుక్కుని తినేందుకు మొహమాటపడే లక్షలాది కుటుంబాల గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

ఈ దశలో ప్రతి ఒక్కరి పరిస్థితిని అధ్యయనం చేయాల్సి ఉంది. మొత్తంగా అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. ఉన్నతవర్గాలు మాత్రమే లాక్‌డౌన్ అనంతర పరిణమాలను నిలదిక్కుకోగలరు. పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మరింత కష్టం తప్పేలా లేదు. లక్షలాదిమంది వలస కార్మికులు, ఇతర అసంఘటితరంగ కార్మికులు,పేదలపై పెనుభారం పడనుంది. లాక్‌డౌన్ కారణంగా ఆహారం లేక ఆకలి చావుల బారిన పడుతున్న నిరుపేదల గురించి ఆలోచించడం లేదు. అవసరంలో వున్న వారందరికీ అపారంగా వున్న ఆహార నిల్వలను పంపిణీ చేయాలని పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడం లేదు. నిజానికి కొత్తగా వస్తున్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో సేకరించి, పాత ధాన్యాన్ని పేదలకు అందచేయడం ద్వారా సమస్యను తీర్చవచ్చు. గోదాముల్లో నిల్వ వున్న బియ్యాన్ని పేదల కోసం వాడాలన్న డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సార్వజనీన ప్రజా పంపిణీ వ్యవస్థకు కేంద్రం ఆహార ధాన్యాలను అందచేయడం ద్వారా, ప్రతి ఒక్కరూ ఆహారా పదార్థాలను తక్కువ ధరలకు కొనుక్కునేలా చేయాలి. ఇకపోతే అంతర్జాతీయంగా చమురు ధరలు రికార్డు స్థాయిలో అత్యంత తక్కువగా వున్న సమయంలో, పైగా లాక్‌డౌన్ కారణంగా అనేక వాహనాలు రోడ్లపై తిరగలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎందకూ పనికిరాని బంగారం ధరలు మాత్రం పెరుగుతన్నాయి. నిజానికి డిమాండ్ లేనప్పుడు ధరలు దిగాలి కానీ ఎందుకు పెరుగుతున్నాయో సామాన్యులకు అర్థం కాని ప్రశ్న. పైగా చమురు దిగుమతుల వ్యయం కూడా తగ్గింది. ఆకలి కోసం, ఆశ్రయం కోసం బతుకు పోరాటం చేస్తున్న లక్షలాది మంది ప్రాణాలను కార్పొరేట్ లాభాల కోసం పణంగా పెట్టరాదు. రాయితీలు అంటూ ఇస్తే అవి పేదలకు చేరాలి. జిడిపి లెక్కలతో ఇప్పుడు వల్లె వేయడం సరికాదు. ప్రజలకు పని, ఆహారం, డబ్బులు అందాయా లేదా అన్నదే ముఖ్యం. వారు బయటకు వస్తే పని కల్పించే వాతావరణం ఉండేలా చేయాలి. భారతదేశంలో కరోనా ప్రభావతంతో అప్రమత్తం అయిన ప్రభుత్వం లాక్‌డౌన్ విధించి నెల రోజులు పూర్తయింది. ఈ సమయంలో దేశ ఆర్థిక కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయాయి. మరోవైపు వివిధ రేటింగ్ ఏజెన్సీలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఎప్పటికప్పుడు అంచనాలు ప్రకటిస్తున్నాయి. దేశంలో కరోనా వైరస్ మహమ్మారి ప్రభావం మార్చి నుండి మొదలైంది. మార్చి 22న జనతా కర్ఫ్యూ విధించగా, అదే రోజు నుంచి లాక్‌డౌన్ ప్రారంభమైంది. మొదట ఏప్రిల్ 14వరకు విధించారు. దీని తరువాత రెండోదశ లాక్‌డౌన్‌ను మే 3 వరకు ప్రకటించారు. అయితే ఈ సమయంలో 6 శాతం వృద్ధి రేటుతో ప్రారంభమైన దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి ఇప్పుడు ఒక శాతానికి పడిపోయింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఐఎంఎఫ్ 2020-21 అంచనా వృద్ధి రేటు 1.9 శాతంగా ఉంది.

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 1.5 శాతం ఉంటుందని ప్రపంచ బ్యాంకు తన అంచనాలో పేర్కొంది. ఆర్‌బిఐ కొన్ని చర్యలు చేపట్టినప్పటికీ భారత ప్రభుత్వం రెండో ఉపశమన ప్యాకేజీని జారీ చేయవచ్చని భావిస్తున్నారు. ఇదంతా ఎలా ఉన్నా కరోనా మహమ్మారి కారణంగా తలెత్తే ఆర్థిక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. నిధుల సృష్టితో పాటు అత్యవసరంగా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించాలి. అలాగే సూక్ష్మ చిన్న మధ్యతరహారుణ రక్షణ పథకాన్ని అమలు చేయడం ద్వారా ప్రజలు తమకుతాముగా నిలదొక్కుకునేలా చేయాలి. అప్పుడే భారత్ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కాగలరు. నిర్మాణ రంగం కూడా భారీగా దెబ్బతినే పరిస్థితులు వచ్చాయి. ఇకపోతే గత దశాబ్దం తరవాత దేశంలో సామాన్యులకు ఇళ్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా పోయింది. సామాన్యులు సొంతింటి కలను నెరవేర్చుకునేలా పరిస్థితులు మారాలి. సిమెంట్, ఇటుక, నిర్మాణరంగ సామాగ్రి చౌకగా లభించడంతో పాటు భూముల దరలను అందుబాటులో ఉండేలా చేయకపోతే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. ప్రజలు తము సంపాదించుకున్న దానితో ఇల్లుకొనుక్కోగలిగే స్థాయి రావాలి. పని చేసుకునే పరిస్తితులు కల్పించాలి. ఈ రంగాలపై తక్షణ కార్యాచరణ చేయాల్సిన అవసరం ఉంది. జిడిపి లెక్కల జోలికి పోకుండా దేశ ప్రజలకు ఏది అవసరమో అన్న కోణంలో పాలన సాగితే, నిర్ణయాలు తీసుకుంటే జిడిపి అదే వృద్ధి చెందుతుంది.

గృహనిర్మాణ రంగం పరిస్థితి ఏమిటి

ఈ రంగాన్ని ఆదుకునేలా చర్యలు ఉండాలి
ప్రజలకు కొనుగోలు అవకాశాలు పెంచాలి

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో కుదేలయిన గృహనిర్మాణ రంగాన్ని ప్రోత్సహిం చాల్సిన అవసరం ఉందని, ప్రజలు కొనుగోలు చేసుకునే స్థాయికి ఈ రంగాన్ని తీసుకుని రావాల్సి ఉందని ఛోటామోటా బిల్డర్లు అంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వమే ఇళ్లు కట్టించే బదులు ప్రజలే కొనుక్కునే స్థాయికి పరిస్థితులు రావాలంటున్నారు. నిర్మాణ రంగానికి ప్రోత్సాహాలతో పాటు, బ్యాంకుల వడ్డీ రేట్లు బాగా తగ్గించాలి.

ప్రజలను రోఇంచుకునే క్రమంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటే ఈ రంగం నిలబడగలదని భావిస్తున్నారు. కరోనా, లాక్‌డౌన్ వల్ల రియల్ ఎస్టేట్ కుదేలయిందని, ఈ పరిస్థితుల్లో 'రెడీ టూ మూవ్' ఇండ్లను అమ్ముకోవాలంటే బిల్డర్లు కూడా డిస్కౌంట్లు ఇవ్వడం తప్ప వేరే మార్గమేదీ లేదని ప్రాపర్టీ బ్రోకరేజ్ కంపెనీ అనరాక్ స్పష్టం చేసింది. ప్రస్తుతం డెవలపర్ల దగ్గర ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్ పుణెలో 78 వేల ఇండ్లు అమ్మకానికి రెడీగా ఉన్నాయి. వీటి విలువ రూ.66 వేల కోట్లు ఉంటుందని అంచనా. డెవలపర్ల దగ్గర లిక్విడిటీ లేదు కాబట్టి డిస్కౌంట్లతో అమ్మకాలు పెంచుకోవాలని అనరాక్ సూచించింది. హోల్డింగ్ కెపాసిటీ ఉన్న వాళ్లు డిస్కౌంట్లు ఇచ్చే అవకాశాలు తక్కువ. అర్జంటుగా డబ్బు కావాలనుకునేవాళ్లు మాత్రం తక్కువ ధరలకే అమ్మవచ్చు. మొత్తం 6.44 లక్షల యూనిట్లలో అమ్ముడుపోని ఇన్వెంటరీ వాటా 12 శాతం.

మిగతా 88 శాతం ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి. తొలిసారిగా ఇల్లు కొనాలనుకునేవారు డెవలపర్లతో బేరమాడితే తక్కువ రేటుకే ఇంటిని దక్కించుకోవచ్చు. హోమ్‌లోన్లపై వడ్డీలు కూడా 7.8 శాతం లోపే ఉన్నాయి. ఇవి మరింతగా తగ్గిస్తే మేలని అంటున్నారు.

లాక్‌డౌన్ వల్ల నిలిచిపోయిన ఇండ్ల రిజిస్ట్రేషన్లను ఆన్‌లైన్‌లో చేయాలని కొన్ని రాష్ట్రాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో ఇళ్ల రిజిస్ట్రేషన్ ధరలను ప్రభుత్వాలు కూడా ప్రజలకోసం తగ్గించుకోవాలి. ఇకపోతేహైదరాబాద్ సహా చాలా నగరాల్లో ఇండ్లకు డిమాండ్ తగ్గుతున్నదని పేర్కొనగా, హైదరాబాద్‌లో ప్లాట్ల విలువ పెరిగిందని ఆన్‌లైన్ బ్రోకరేజీ సంస్థ ప్రాప్‌టైగర్ డాట్ కాట్ రిపోర్టు వెల్లడించింది. హైదరాబాద్ రేట్లు బెంగళూరు, చెన్నైని మించిపోతున్నాయి. ఈ దశలో ఇక్కడే ధరలు తగ్గించాలి. ధరలు పెంచడం అన్నది అభివృద్ధిలో భాగంగా చూస్తే అసలుకే మోసం రాగలదు. కొత్త ప్రాజెక్టులు గత సంవత్సరంతో పోలిస్తే 56 శాతం తగ్గాయి. ఈ దశలో ప్రజలకు కొనుగోలు అవకాశాలు కల్పిస్తే నిర్మాణరంగం కూడా కోలుకోగలదు.

నగరంలో ఫలిస్తున్న పోలీస్ వ్యూహం

మధ్యాహ్నానికే షాపుల మూసివేత
రోడ్డెక్కితే వాహనం సీజ్
మూడు కమిషనరేట్ల పరిధిలో కఠినంగా అమలు

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): గత నాలుగురోజులుగా జంటనగరాల్లో పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్‌లో కేసుల సంఖ్య పెరగడంతో పాటు సిఎం కెసిఆర్ కట్టడికి కఠినంగా ఉండాలని ఆదేశించిన నేపథ్యంలో లాక్‌డౌన్‌ను మరింత పకడ్బందీగా అమలుచేసే లక్ష్యంతో పోలీసుశాఖ నడుం బిగించింది. ఎక్కడికక్కడ కాలనీలను కట్టడి చేస్తోంది. ప్రభుత్వం గుర్తించిన దాదాపు 320కిపైగా కంటైన్మెంట్ జోన్లలో పోలీసులు సరికొత్త ప్రచారం ప్రారంభించారు. ఆయా జోన్లలో ప్రజలు పక్కింటికి కూడా వెళ్లేందుకు అనుమతి నిషేధించారు. పటిష్ట బందోబస్తు చర్యలతో ఈ జోన్లలో కర్ఫ్యూ పగలూ, రాత్రి పక్కాగా అమలవుతోంది. అలాగే, ఇళ్లలోనూ భౌతికదూరం పాటించాలని సూచిస్తున్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ఇదే మార్గమంటూ ఉదయం, సాయంత్రం వేళల్లో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రోడ్డెక్కితే బండి పోవడం ఖాయమన్న భయం కలగిస్తున్నారు. హైదరాబాద్ పరిధిలోని ముగ్గురు పోలీస్ కమిషనర్లు గట్టిగా రంగంలోకి దిగారు. బ్యారికేడ్లు పెట్టి జనం ముందుకు కదలకుండా చేశారు. కరోనా కేసులు అధికంగా వెలుగుచూస్తున్న సమస్యాత్మక ప్రాంతాల్లో వ్యాపార, ఇతర కార్యకలాపాలను మధ్యాహ్నానికే పరిమితం చేస్తున్నారు. దీని ప్రకారం కిరాణా, పెట్రోలు బంకులు, ఇతర వ్యాపారాలను ఉదయం 7 నుంచి 12 గంటల వరకే నడపాలని పోలీసులు ఇప్పటికే దాదాపు అన్ని పీఎస్ పరిధిలోని ఆయా నిర్వాహకులకు సూచించినట్టు సమాచారం.బుధవారం నుంచి రాష్ట్రంలోని పలు పట్టణాల్లో మధ్యాహ్నం తరువాత వ్యాపార కార్యకలాపాలు దాదాపు స్తంభించాయి. మధ్యాహ్నం వరకే షాపులకు అనుమతి ఇస్తున్నారు. ఇకపోతే ఒకసారి బయటకు వచ్చిన వ్యక్తి మరునాడు కన్పిస్తే కఠినంగానే వ్యవహరిస్తున్నారు. వైరస్‌ను ఒకచోట నుంచి మరోచోటకు మోసుకెళ్లేది మనుషులే కాబట్టి.. జనసంచారంపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులు నిర్ణయించారు. అకారణంగా జనం బయటికి వచ్చేందుకు వాహనాలు కూడా ఒక కారణం. వీటి కట్టడికి పెట్రోలుబంకుల పనివేళలను కుదించాలని నిర్ణయించారు. అన్ని సూపర్‌మార్కెట్లు, కిరాణాషాపుల వద్ద భౌతికదూరం అమలు కాకపోతే.. వారిపై చర్యలు తప్పవన్న డీజీపీ మహేందర్‌రెడ్డి హెచ్చరికల ప్రభావం బాగా కనిపిస్తోంది. వ్యాపారులంతా తమ వద్దకు వచ్చేవారిని సర్కిళ్లలోనే నిలవాలని కోరుతున్నారు. ఇక, రాష్ట్ర సరిహద్దుల వద్ద భద్రతను పెంచారు. పోలీసులు అనుమతించిన పాసులుంటే తప్ప.. ఎవరినీ రాష్ట్రం లోపలికి, బయటికి వదలట్లేదు. కారణం లేకుండా బయటికి వచ్చేవారిని నియంత్రించేందుకు కఠిన విధానాన్ని అవలంబిస్తున్నారు. పోలీస్, బల్దియా, రెవెన్యూ, మున్సిపల్, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖలు సమన్వయంగా పనిచేసేలా మంత్రులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జనం బయటికి రాకుండా కఠినంగా వ్యవహరించారు. వాహన సంచారం తగ్గించేందుకు బంకులు, వ్యాపార సముదాయాల పనివేళలు కుదించాలని నిర్వాహకులే స్వయంగా నిర్ణయం తీసుకోవడం పోలీసులకు కలిసివచ్చింది. దీంతో పగలు, రాత్రి కర్ఫ్యూ సమర్థంగా అమలైంది. లాక్‌డౌన్ కారణంగా పోలీసుల తీరుతో ప్రజలు మొదట్లో కాస్త ఇబ్బందిఎదినా, కరోనా కేసులు తగ్గుముఖం పట్టడంతో అంతా పోలీసుల పనితీరును ప్రశంసిస్తున్నారు. వైరస్ తీవ్రతపై ప్రచారంచేసి ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా కలసి వస్తోంది. నగర పోలీస్ కమిషనర్ అంజనీ కుమార్, సైబరాబా÷- కమిషనర్ సజ్జన్నార్, రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్‌లో నిరంతరాయంగా రోడ్లపైనే ఉంటూ కట్టడిలో ముందుంటున్నారు.

తాలుపేరుతో దోపిడీ. మరోచోట ధాన్యం దగ్ధం

రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాలు పేరుతో మోసం చేస్తున్నారని ఆవేదనకు గురైన రైతులు తమ ధాన్యాన్ని తగులబెట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో వరికి క్వింటాలుకు 5 నుంచి 10 కిలోలు తాలు పేరుతో తొలగించి మోసం చేస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మండల కేంద్రంలో రైతులు ధాన్యాన్ని తగలబెట్టారు. తమను తీవ్రంగా దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. మంత్రులు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. కావాలనే తమకు నష్టం కలిగిస్తున్నారని మండిపడ్డారు.

పట్టణాలతో పోలిస్తే పల్లెలే బెటర్

గ్రామాల్లో ఖచ్చితంగా అమలవుతున్న లాక్‌డౌన్
చదువుకున్న వారే ఉల్లంఘనులు

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్న వారిలో జిల్లాల వాసులు, గ్రామీణులు ముందున్నా.. నగరాలు, పట్టణాల్లో కొందరు ఆకతాయిలు మాత్రం వీటిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఈ పోకడలు గ్రేటర్ పరిధిలో మరీ అధికంగా నమోదవుతున్నాయి. ఇప్పటివరకూ లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించి రోడ్లమీదకు వచ్చిన లక్షకుపైగా వాహనాలు కేవలం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే కావడం విశేషం. వీరికి నిబంధనల పట్ల ఏమాత్రం లెక్కలేదన్న విషయం దీనితో తేటతెల్లమవుతోంది. ఉల్లంఘనుల్లో అధికశాతం చదువుకున్న యువతే కావడం గమనార్హం. ఉల్లంఘనల శాతం జిల్లాల్లో 30 శాతంగా ఉండగా, హైదరాబాద్‌లో మాత్రం 50 శాతంగా ఉండటం గమనార్హం. ఇక పాతబస్తీలో లాక్‌డౌన్ నిబంధనలు సరిగా అమలు కావడం లేదు. లాక్‌డౌన్ అంటే అస్సలు ఐడియాలేని వారిలో ఇక్కడే అధికంగా ఉన్నారు. ఈ ఆరుశాతం మంది కరోనా వైరస్‌ను మోసుకెళ్లే క్యారియర్లుగా మారే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. జిల్లాల్లో ప్రజలు నూటికి నూరు పాళ్లు సహకరిస్తుంటే.. పట్టణాల్లో మాత్రం లాక్‌డౌన్ ఆశయాన్ని నీరుగార్చేలా.. పోలీసుల ప్రయత్నాలను అపహాస్యం చేసేలా కొందరు ప్రవర్తిస్తున్నారు. లాక్‌డౌన్ ఎంతకాలం కొనసాగించాలి? అన్న అంశంపై ఆన్‌లైన్‌లో తెలంగాణ పోలీసులు ఇటీవల ఓ సర్వే నిర్వహించారు. అందులో లాక్‌డౌన్‌ను సమర్థిస్తూ దాదాపుగా 94 శాతం మంది మద్దతు తెలిపారు. ఉల్లంఘిస్తున్న వారితోనే అసలు సమస్య అని పోలీసులు పేర్కొంటున్నారు. వీరికి కనీసం లాక్‌డౌన్ సమయాలపై కూడా అవగాహన లేకపోవడం గమనార్హం. అందుకే, ఇష్టానుసారంగా వేళాపాళా లేకుండా బయటికి వస్తున్నారు. వీరు వైరస్ క్యారియర్లుగా మారితే కరోనా కేసుల సంఖ్య పెరిగే ప్రమాదముందని పోలీసులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు కిరాణా, ఇతర నిత్యావసర సరుకుల వ్యాపారాలకు అనుమతి ఉంది. కానీ, ఇదే ఆసరాగా చేసుకుని చాలామంది భౌతికదూరాన్ని పాటించడం లేదు. అసలే కరోనా పాజిటివ్ కేసుల్లో గ్రేటర్ మొదటిస్థానంలో ఉన్నా, ఇక్కడ కొందరు ప్రజలు ఏమాత్రం బాధ్యతగా వ్యవహరించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగ

జిల్లాలో కరోనా వ్యాప్తిని అడ్డుకున్నాం

కట్టుదిట్టమైన చర్యలతోనే సాధ్యమయ్యింది: మంత్రి

నిర్మల్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): జిల్లాలో అందరి సహకారంతో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా అరికట్టగలిగామని రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కట్టుదిట్టమైన చర్యలఉ తీసుకోవడం వల్లనే ఇది సాధ్యమయ్యిందన్నారు. శనివారం నిర్మల్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తరపున డీపీవో ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీకి 50 మాస్కులను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లోల మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో అందరి సహకారంతో కరోనా వైరస్‌ను అరికట్టగలిగామన్నారు. కరోనా భారిన పడిన 20 మందిలో 8 మంది పూర్తిగా కోలుకొని నిన్న డిశ్చార్జీ అయినట్లు తెలిపారు. వారిని హోం క్వారంటైన్‌కు తరలించినట్లు చెప్పారు. వైరస్ నియంత్రణకు వైద్యులు, పోలీసులు, రెవెన్యూ, శానిటైజేషన్ సిబ్బంది బాగా పనిచేస్తున్నట్లు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత సఫాయి కర్మచారులకు కూడా రేపటి నుంచి సర్పంచ్, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీల ఆధ్వర్యంలో బియ్యం, నూనె, పప్పు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. లాక్‌డౌన్ కాలంలో పేదలు ఇబ్బందులు పడొద్దని సీఎం కేసీఆర్ బియ్యం, నగదును అందిస్తున్నారన్నారు. ఇదేవిధంగా మే నెలలో కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు కే.రామకిషన్ రెడ్డి, అల్లోల మురళీధర్ రెడ్డి, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో క్యాంపు కార్యాలయంలో పంచాయితీలకు మాస్కులు పంపిణీ చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

తమిళనాడులో లాక్‌డౌన్.. మార్కెట్లకు పోటెత్తిన జనం

హైదరాబాద్, ఏప్రిల్25: ఆదివారం ఉదయం 6 గంటల నుంచి నాలుగు రోజుల పాటు తమిళనాడులో కఠినమైన రీతిలో లాక్‌డౌన్ అమలు చేయనున్నారు. దీంతో ఇవాళ జనం మార్కెట్లకు పోటెత్తారు. కూరగాయలు, కిరాణా దుకాణాలకు ఎగబడ్డారు. చెన్నైతో పాటు కోయంబత్తూర్, తిరుపూర్, మధురై, సేలం పట్టణాల్లో జనం మార్కెట్ల వద్ద నిత్యావసరాలు కొనేందుకు బారులు తీరారు. కూరగాయలు, కిరాణా దుకాలు మధ్యాహ్నం 3 గంటల వరకు ఓపెన్ ఉంటాయని సీఎం పళనిస్వామి తెలిపారు. లాక్‌డౌన్ అమలైతే పరిస్థితి కష్టంగా ఉంటుందని భావించిన జనం.. వేల సంఖ్యలో మార్కెట్ల బాట పట్టారు. ఆ టెన్షన్‌లో వారంతా సోషల్ డిస్టాన్సింగ్ పాటించలేదు. చెన్నై, మధురై, కోయంబత్తూర్ పట్టణాల్లో నాలుగు రోజుల పాటు, సేలమ్, తిరుపూర్ పట్టణాల్లో మూడు రోజుల పాటు కఠినమైన లాక్డౌన్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు.

రేపటి నుంచి ఆ అయిదు పట్టణాల్లో ఎటువంటి షాపులు తెరవరు. కేవలం మొబైల్ వెజిటెబుల్ ఔట్‌లెట్స్ ద్వారా మాత్రమే కూరగాయలు అమ్ముతారు. హాస్పిటల్ ఫార్మసీలు, మెడికల్ షాపులను తెరిచి ఉంచనున్నారు. లాక్‌డౌన్ అయిన నగరాల్లో రెండు దఫాలు డిస్ఇన్‌ఫెక్షన్ డ్రైవ్‌లు నిర్వహించనున్నారు. ఏటీఎంలు, అన్నా క్యాంటీన్లు తెరుచుకుని ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తమిళనాడులో ఇప్పటి వరకు 1800 మందికి కరోనా వైరస్ సోకింది. 22 మంది మరణించారు. చెన్నైలో 452, కోయంబత్తూర్‌లో 141, తిరుపూర్‌లో 110, మధురైలో 56, సేలమ్‌లో 30 కేసులు నమోదు అయ్యాయి.

కరోనా గురించి ప్రపంచానికి నిజాదు దాచిన చైనా

ముందే తెలిసినా హెచ్చరించని డ్రాగన్: మైక్ పాంపియో

న్యూయార్క్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి గురించి చైనాకు గతేడాది నవంబర్ ప్రారంభంలోనే తెలుసునని.. కానీ, ఆ వివరాలను ప్రపంచానికి వెల్లడించలేదని అమెరికా విదేశాంగమంత్రి మైక్ పాంపియో ఆరోపించారు. దీనివల్లే ప్రపంచ దేశాలన్నీ కరోనా ప్రమాదాన్ని గుర్తించడంలో వెనుకబడ్డాయన్నారు. చైనా వైఖరి ఎంతమాత్రం బాగాలేదని, భవిష్యత్తులో ఆ దేశం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, ప్రపంచ దేశాలన్నీ కరోనాపై పోరులో నిమగ్నమై ఉంటే.. చైనా మాత్రం దక్షిణ సముద్రంలో తన విస్తరణ ఎజెండాను ముందుకు తీసుకెళ్లున్నదని పాంపియో పేర్కొన్నారు. సైనిక నౌకలను మోహరించి.. గ్యాస్, చమురు నిక్షేపాల ప్రాజెక్టులు చేపట్టిన ఇతర దేశాలను బెదిరింపులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఆగ్నేయాసియా దేశాల విదేశాంగమంత్రులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.

అమెరికా యుద్ధనౌకలో 18మందికి కరోనా

సముద్రజలాల్లో విధి నిర్వహణలో ఉన్న మరో అమెరికా యుద్ధనౌకలో కరోనా ప్రజ్వరపిల్లింది. నౌకాదళానికి చెందిన డిస్టాయ్రర్ 'యూఎస్ఎస్ కిడ్'లో కరోనా విస్తరించడంతో ఆ నౌకను రేవుకు తరలిస్తున్నట్టు అధికారులు తెలిపారు. కనీసం 18 మందికి కరోనా సోకింది. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు భావిస్తున్నారు. నౌకపై కరోనా ఏమేరకువిస్తరించిందీ అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం 'యూఎస్ఎస్ కిడ్' మధ్య అమెరికా తీరంలో మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టే విధులు నిర్వహిస్తున్నది. నౌకలో మొత్తం 350 మంది సిబ్బంది ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా డ్యూటీలో ఉన్న అమెరికా నౌకాదళంలో కరోనా కారణంగా రేవుకు రప్పిస్తున్న రెండో యుద్ధనౌక ఇది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 90 నౌకలు విధులు నిర్వహిస్తు న్నాయి. యూఎస్ఎస్ థియోడోర్ రూజ్‌వెల్ట్ యుద్ధనౌక ఇటీవలే కరోనా కారణంగా రేవుకు తరలించిన సంగతి తెలిసిందే. 'యూఎస్ఎస్ కిడ్'లో ఓ నావికునికి జబ్బు చేయడంతో శాన్ అంటోనియోకు తరలించి పరీక్షలు జరిపారు. అతడికి కరోనా పాజిటివ్ రావడంతో నౌక మీదకు ప్రత్యేక వైద్య బృందాన్ని పంపారు. అతనితో ఎవరెవరు గడిపిందీ తెలుసుకుని పరీక్షలు జరుపుతున్నారు.

ప్రకాశంలో కరోనా కలకలం

జిల్లాలో 53కు చేరిన పాజిటివ్ కేసులు

ఒంగోలు,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): ప్రకాశం జిల్లాలో కరోనా కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. తాజాగా మరో ముగ్గురికి వైరస్ సోకింది. దీంతో జిల్లాలో పాజిటివ్ కేసుల సంఖ్య 53కు చేరింది. చీరాలలో ఒకరు, గుడ్లూరులో ఒకరు, పొరిసపాడు మండలం రావినూతలలో ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్న ఓ నర్సుకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఈ ముగ్గురిని ఒంగోలు రిమ్స్‌లోని ఐసోలేషన్ వార్డుకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ముగ్గురితో సన్నిహితంగా ఉన్న వారిని గుర్తించి క్వారంటైన్‌కు తరలిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా కరోనా వైరస్ కేసులు బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. రావినూతలలో ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్న నర్సుకు కరోనా పాజిటివ్ రావడంతో ఆ గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆందోళన మొదలైంది. ఆరు రోజుల క్రితం ఆదే గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్‌కు నెల్లూరులో కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో అతనికి కాంటాక్ట్ లిస్టులో ఉన్న నర్సుకు పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్‌గా తేలింది. ఆమె పనిచేస్తున్న ఆస్పత్రి సిబ్బందితో పాటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. రావినూతలలో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఇప్పటి వరకు ఒంగోలు నగరంతో పాటు మున్సిపాల్ ప్రాంతాలకే పరిమితమైన కరోనా వైరస్ కేసులు ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు కరోనా వైరస్ బారిన పడి కోలుకున్న వారిని డిశ్చార్జ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు కరోనా నుంచి ప్రజలను కాపాడలంటూ జిల్లాలోని జె.పంగులూరులో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మమ్మ అమ్మవారికి పూజలు చేసి వైరస్ ప్రభావం తగ్గిపోయి ప్రజలంతా క్షేమంగా ఉండేట్లు చూడాలని కోరుకున్నారు.

అన్నార్తుల కోసం ఫోన్ చేస్తే ఆహారం

ఆ నంబర్‌ను ప్రచారం చేయండి: కవిత

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎవరికైనా భోజనం కావాలనుకుంటే జీహెచ్ఎంసీ కాల్ సెంటర్ నంబర్ 040- 21111111కి ఫోన్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ తెలిపిన విషయం బాగా ప్రచారం చేయాలని మాజీ ఎంపి కవిత పిలుపునిచ్చారు. దీంతో అన్నార్తులకు ఆహారం దక్కే అవకాశం ఉందన్నారు. ఈ ఫోన్ నంబర్‌ను విస్తృత ప్రచారంలోకి తీసుకురావాల్సిందిగా మాజీ ఎంపీ కవిత నెటిజన్లను కోరారు. లాక్‌డౌన్ విపత్కరకాలంలో రాష్ట్రంలో ఏ ఒక్కరు ఆకలితో అలమటిచ్చొందన్న సీఎం కేసీఆర్ పిలుపు మేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఎక్కడికక్కడ వలస కూలీలను, నిరుపేదలను ఆదుకుంటున్నారు. తాజాగా సీఎం కార్యాలయం తీసుకువచ్చిన ఈ సౌకర్యం ద్వారా ఏ ఒక్కరు ఆకలితో ఉండరని ఆమె పేర్కొన్నారు. కరోనా కట్టడి చర్యల్లో భాగంగా దేశవ్యాప్తంగా విధించిన లాక్ డౌన్ తో బడుగు, బలహీన వర్గాలు?వలస కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమందికైతే తినడానికి ఆహారం దొరకని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో తెలంగాణలో ఎవ్వరినీ ఆకలితో పస్తులుండనివ్వమని హామి ఇచ్చిన కేసీఆర్..అందరికీ ఇప్పటికే రేషన్ అందించారు. ఇంకా జీహెచ్ఎంసీ పరిధిలో గ్రౌండ్ లెవల్ లో ఎవరైనా అన్నం దొరక్క ఇబ్బందిపడుతుంటే..వారికి సాయం చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం గొప్ప నిర్ణయం తీసుకుంది. ఆహారం దొరకనివారు ఫోన్ చెయ్యడానికి ఓ నెంబర్ కేటాయించింది. ఆ నెంబర్ కి ఫోన్ చేసిన కొద్ది నిమిషాల్లోనే ఫుడ్ తీసుకెళ్లి ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసింది.

సర్వేకు వెళ్లిన ఆశావర్కర్‌పై దాడి

కొత్తగూడెం,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటింటి సర్వేకు వెళ్లిన ఓ ఆశావర్కర్‌పై దాడి చేశారు. కొత్తగూడెంలోని సన్యాసి బస్తీలో సర్వేకు వెళ్లిన ఆశా వర్కర్‌ను కరోనా వ్యాధి తీసుకువస్తున్నారంటూ దాడి చేశారు. విధి నిర్వహణలో భాగంగానే తాము సర్వే చేస్తుంటే దాడికి దిగారని ఆశావర్కర్లు వాపోయారు. తమకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

అక్బరుద్దీన్‌కు కూడా శాపాలు పెడతారేమో?

సోషల్ మీడియాలో విజయశాంతి

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): గాంధీలో సరైన వైద్య సదుపాయాలు లేవన్న వార్తపై కరోనా వైరస్ రావాలంటూ సీఎం కేసీఆర్ పెట్టిన శాపంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్ పర్సన్ విజయశాంతి సోషల్ మీడియా ద్వారా స్పందించారు. వైద్య సదుపాయాలు లేవన్నందుకే రాధాకృష్ణకు కరోనా రావాలన్న సీఎం కేసీఆర్... గాంధీ ఆస్పత్రి జైలులా మారిందంటూ వ్యాఖ్యలు చేసిన ఎంఐఎం శాసనసభ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీకి ఎలాంటి శాపనార్థాలు పెడతారంటూ తెలంగాణ ప్రజలు భయపడుతున్నారని విజయశాంతి అన్నారు. హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్న తీరుపై ఎంఐఎం నేత అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద దుమారం రేగింది. ప్రపంచమంతా కరోనా మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడుతున్న తరుణంలో.. కొన్ని లోపాలున్నా... వాటిని పట్టించు కోకుండా అందరూ ప్రభుత్వానికి బానటగా నిలవాలని తెలంగాణ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అంతటితో ఆగకుండా గాంధీ ఆస్పత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేవని రాసిన కారణంగా కరోనా రావాలని కేసీఆర్ శాపం పెట్టారు. వైద్య సదుపాయాలు లేవు అన్నందుకే కరోనా రావాలన్న కేసీఆర్ మరి గాంధీ ఆసుపత్రి జైలు మాదిరిగా ఉందని విమర్శించిన అక్బరుద్దీన్ పై ఎలాంటి శాపనార్థాలు పెడతారోననీ రాములమ్మ అన్నారు. విజయశాంతి తన సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేశారు.

ట్రంప్ వ్యాఖ్యలపై దుమారం

రసాయనాలు ఇంజెక్ట్ చేసుకోవాలన లేదు మాటమార్చిన అగ్రరాజ్యాధినేత

వాషింగ్టన్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కరోనా పేషెంట్లకు వైరస్‌ను చంపేసే రసాయనాలు ఎక్కించాలంటూ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తాను వ్యంగ్యపూరితంగా మాట్లాడానని.. రసాయనాలు ఇంజెక్ట్ చేసుకోవాలని ప్రజలకు ప్రోత్సహించే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. మహమ్మారి కరోనాతో అమెరికాలో వేలాది మంది మృత్యువాత పడుతున్న వేళ.. వైరస్‌ను నాశనం చేసేందుకు అతినీలలోహిత కిరణాలను రోగుల శరీరంలోకి పంపించాలంటూ ట్రంప్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. శ్వేతసౌధంలో గురువారం విలేకరుల సమావేశంలో హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం శాస్త్రవేత్తలు వైరస్‌పై చేసిన అధ్యయన ఫలితాలను ఆ శాఖ సహాయ మంత్రి బిల్ బ్రయాన్ వెల్లడిస్తున్న సమయంలో ట్రంప్ అనుచిత సలహాలు ఇచ్చారు. ట్రంప్ ప్రమాదకర సలహాలపై వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. చేతులు తరచూ శుభ్రం చేసుకోవడం, మాస్కులు ధరించడం, సామాజిక ఎడబాటు పాటించడం వంటి జాగ్రత్తలతో కరోనా వ్యాప్తిని అరికట్టగలమని.. వ్యాక్సిన్ కనుగొనేంత వరకు నివారణ ఒక్కటే మార్గమని పేర్కొంటున్నారు. అంతేగానీ ఇలాంటి అనాలోచిత వ్యాఖ్యలతో ప్రజలను గందరగోళంలో పడేయవద్దని హితవు పలికారు.ఇక రసాయనాలు ఎక్కించుకునే విషయంపై మేరీల్యాండ్ రాష్ట్ర ఎమర్జెన్సీ విభాగానికి పెద్ద ఎత్తున కాల్స్ వచ్చాయంటూ ట్విటర్‌లో పేర్కొంది. అధ్యక్షుడి వ్యాఖ్యల నేపథ్యంలో ప్రజలు విపరీత చర్యలకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో శుక్రవారం నాటి సమావేశంలో విలేకరులు ట్రంప్ ముందు ఈ విషయాలు ప్రస్తావించగా.. అసలేం జరుగుతుందో చూడాలనే మీలాంటి రిపోర్టర్లతో నేను వ్యంగ్యపూరిత వ్యాఖ్యలు చేశాను. అంతేగానీ రసాయనాలు ఎక్కించుకోమని ఎవరికీ చెప్పలేదు. ఆ అవకాశాలు ఉంటాయా అని అడిగాను అంతేఅని పేర్కొన్నారు. వీలైతే రసాయనాలు చేతి మీద రుద్దుకోవాలని మాత్రమే అన్నానంటూ మాట మార్చారు. కాగా గతంలోనూ తన వ్యాఖ్యలు వక్రీకరించారంటూ ట్రంప్ అనేకమార్లు మీడియాపై మండిపడిన విషయం తెలిసిందే.

ఎపిలో పెరుగుతున్న కరోనా కేసులు

మరో 61 కేసులు నమోదు అయినట్లు వెల్లడి

24గంటల వ్యవధిలో ఇద్దరు మృతి

అమరావతి,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ వేగంగా విస్తరిస్తోంది. గడచిన 24 గంటల్లో కొత్తగా 61 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది. దీంతో ఇప్పటి వరకు రాష్ట్రంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1016కు చేరింది. 24 గంటల వ్యవధిలో కరోనాతో ఇద్దరు మరణించారు. కరోనా బారినపడి మృతిచెందిన వారి సంఖ్య 31కి పెరిగింది. ఇప్పటి వరకు ఏపీలో 171 మంది డిశ్చార్జ్ అయ్యారు. అనూహ్యంగా శ్రీకాకుళం జిల్లాలో తొలిసారిగా మూడు పాజిటివ్ కేసులు నమోదు కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం మండలంలో కొత్తగా 3 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో మొత్తం 171 మంది డిశ్చార్జ్ కాగా.. ఇప్పటి వరకు 31 కరోనా మరణాలు సంభవించాయి. ఇక ప్రస్తుతం 814 మంది చికిత్స పొందుతున్నారు. జిల్లాల వారీ వివరాల ప్రకారం అనంతపురంలో కొత్తగా 5, తూర్పు గోదావరిలో 3, గుంటూరులో 3, కడపలో 4, క్రిష్ణాలో 25, కర్నూలులో 14, నెల్లూరులో 4, శ్రీకాకుళంలో 3 కేసులు నమోదయ్యాయి. ఇక ప్రకాశం, విశాఖపట్నం, విజయనగరం, పశ్చిమ గోదావరి, చిత్తూరు జిల్లాల్లో కొత్తగా ఒక్క కరోనా కేసు నమోదు కాలేదు.గడిచిన 24 గంటల్లో 26 మంది కోవిడ్ నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ప్రకాశంలో 11, తూర్పు గోదావరిలో 4, కృష్ణలో 4, కర్నూలులో 3, అనంతపూర్, నెల్లూరులో ఇద్దరి చొప్పున డిశ్చార్జ్ అయ్యారు. ఈరాష్ట్రంలో కొత్తగా కర్నూలులో ఒకరు, కృష్ణలో ఒకరు కోవిడ్‌తో మరణించారు.

రైతుల సమస్యలను మాత్రమే ప్రస్తావించాం

రాజకీయాలను కాదు: బిజెపి ఎమ్మెల్సీ

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ధాన్యం కొనుగోళ్లలో ఉన్న సమస్యలనే బిజెపి ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేసిందని పార్టీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ రామచంద్రరావు అన్నారు. రైతుతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాము సమాచారం ఇచ్చామని, దీనిని సానుకూలంగా తీసుకుని చర్యలు తీసుకుంటే సమస్యలు పరిష్కారం కాగలవని అన్నారు. గ్రామస్థాయిలో ఉన్న రైతుబంధు సమితులు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. రైతు సమన్వయ సమితులు,అధికారులు, మిల్లర్లకు కొమ్ము కాస్తున్నారని, బ్రోకరిజం చేస్తున్నారని ఆరోపించారు.గిట్టుబాటు ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ఒక రోజు ఉపవాస దీక్ష చేస్తే విమర్శలు చేయడం తగదన్నారు. ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నందుకు, నిరసనగా రైతులకు మద్దతుగా ఈ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిన్న రైతుల విషయం, కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లపై కనీసం స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తాము సూచనలు చేసినా, సలహాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. లాక్‌డౌన్ కాలంలో ఐకేపీకి తెచ్చిన ధాన్యం తిరిగి తీసుకెళ్లాలంటే రైతు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.ఎక్కడా ఎలక్ట్రానిక్ కాంటాలు లేవన్నారు. కొన్చోట్ల కొనుగోళ్లు ప్రారంభించనే లేదన్నారు. ఈ పరిస్థితులతో రైతులు లాభాలు ఆశించడం లేదని, పెట్టిన పెట్టుబడి వస్తే చాలు అంటున్నారని, గిట్టుబాటు లేక వారు కన్నీరు పెడుతున్నారన్నారు. రూ. 30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అంటున్న ప్రభుత్వం ఎందుకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని రైతు సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించమంటే విమర్శలు చేస్తున్నారని అన్నారు.

లాక్‌డౌన్ వేళ పేదలకు అండగా ప్రభుత్వం

స్వచ్ఛంద సంస్థల పనితీరు అభినందనీయం

సరుకులు పంపిణీ చేసిన మంత్రి కొప్పుల

జగిత్యాల,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ వేళ ప్రభుత్వం పేదలకు అండగా నిలిచిందని, పలు స్వచ్ఛంద సంస్థలుకూడా ముందుకు వస్తున్నాయని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అందరం కలసి పేదలను ఆదుకోవాలని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక నిరుపేదలకు, ఆటో డ్రైవర్లకు మంత్రి కొప్పుల ఈశ్వర్ నేడు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఉమాశంకర్ గార్ డెన్‌లో 21వ వార్డులోని పేదలకు దాతల సహకారంతో మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... ఇతరులను ఆదుకోవాలి, సహాయం చేయాలనే మంచి మనస్సు ఉంటే ఇలాంటి సమయంలో అందించవచ్చన్నారు. ఈ క్లిష్ట సమయంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్న దాతలకు కృతజ్ఞతలన్నారు. వైరస్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ స్వీయ నిర్బంధం పాటించాలని, ప్రజలంతా ఇండ్లకే పరిమితం కావాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు.నిత్యావసర సరుకులు సరిగ్గా అందుతు న్నాయా..? వైద్య సిబ్బంది సర్వే ఎలా ఉందని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, బయటకు వెళ్తే కచ్చితంగా మాస్కు ధరించాలని సూచించారు. నియంత్రిత ప్రాంత ప్రజలు ఆందోళన చెందవద్దని, ఏ ఇబ్బందులు రాకుండా సరుకులతోపాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలతో యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవడం వల్లే జిల్లాలో కొత్త కేసులు లేవని, త్వరలోనే కరోనా రహిత జిల్లాగా అవతరిస్తుందని పేర్కొన్నారు. మే 7 వరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఇదే సందర్భంలో రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రైస్ మిల్లర్లు వరి ధాన్యం దిగుమతి చేసుకోవాలని మంత్రి సూచించారు. మిల్లర్లు రైతుల బాధలు దృష్టిలో పెట్టుకుని ధాన్యం దిగుమతులపై ఆంక్షలు పెట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియన్ క్రికెటర్ వాట్సన్ మృతి

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్, ఆల్‌రౌండర్ గ్రేమ్ వాట్సన్ (75) మృతి చెందారుడు. తుదిశ్వాస విడిచాడు. వాట్సన్ మృతిపట్ల ఐసీసీ, క్రికెట్ ఆస్ట్రేలియాతో పాటు పలువురు మాజీ, ప్రస్తుత క్రికెటర్లు సంతాపం తెలియజేశారు. కాగా, 1967 నుంచి 1972 మధ్యలో ఆయన ఆస్ట్రేలియా తరపున ఐదు టెస్ట్ మ్యాచ్‌లతోపాటు, 1972లో రెండు వన్డేలు ఆడారు. విక్టోరియా జట్టు తరపున తన క్రికెట్ కెరీర్‌ను ఆరంభించిన వాట్సన్ 1966-67లో సౌతాఫ్రికా పర్యటనకు ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కించుకున్నాడు. మెల్‌బోర్న్ వేదికగా 1971-72లో జరిగిన ఓ మ్యాచ్‌లో టోనీ గ్రెగ్ అనే బౌలర్ వేసిన బంతి వాట్సన్ ముక్కుకు బలంగా తగిలింది. దీంతో డాక్టర్లు అతనికి ఆరు వారాలు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆ తర్వాత కోలుకున్నప్పటికీ ఆయన చివరి రెండు టెస్టులు, రెండు వన్డేలు మాత్రమే ఆడారు.

దేశవ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులు

అన్ని రాష్ట్రాల సిఎస్‌ఉల, డిజిపిలో కేబినేట్ సెక్రటరీ చర్చ

న్యూఢిల్లీ,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలచీఫ్ సెక్రటరీలు, డీజీపీలతో కేంద్ర కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గాబా సమావేశం నిర్వహించారు. ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరుపుతున్నారు. అన్ని రాష్ట్రాల వైద్యారోగ్యశాఖ అధికారులు కూడా ఈ సమావేశంలో భాగమయ్యారు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఆయన ఆరా తీస్తున్నారు. వైరస్ వ్యాప్తి నియంత్రణ, కరోనా బాధితులకు అందిస్తున్న వైద్య సహాయంపై వివరణాలను సేకరిస్తున్నారు. కోవిడ్-19 నివారణ చర్యలు, గ్రీన్ జోన్లలో మినహాయింపులు, వలస కూలీల సమస్య, విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల అంశాలు సమీక్షలో చర్చకు వచ్చాయి. మరోవైపు భారత్‌లో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతూనే ఉంది. గడిచిన 24 గంటల్లో వైరస్ కారణంగా 57మంది మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 775కి చేరింది. దేశవ్యాప్తంగా శనివారం ఉదయం నాటికి మొత్తం 24,506 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. అలాగే 18,668 యాక్టివ్ కేసులు ఉండగా, 5,063 మంది కోలుకున్నట్లు కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రకటన విడుదల చేసింది. మహారాష్ట్రలో ఇప్పటివరకూ 301మంది చనిపోగా, గుజరాత్‌లో 127మంది, ఢిల్లీలో 53మంది మృతి చెందారు. కాగా దేశంలో అతిపెద్ద కరోనా హాట్‌స్పాట్ జిల్లాల్లో ఈ మహమ్మారి వ్యాప్తి అధికంగా ఉందని కేంద్ర హోంశాఖ ఆందోళన వ్యక్తం చేసిన విషయం త

విపత్తు కాలంలో స్వచ్ఛంద సంస్థలు స్పందించాలి : సూర్యాపేట కలెక్టర్

సూర్యాపేట,ఏప్రిల్ 25 : విపత్తులు సంభవించినప్పుడు స్వచ్ఛంద సంస్థలు సేవలందించేందుకు విధిగా ముందుకు రావాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఎస్ ఫౌండేషన్(దివంగత గుంటకండ్ల సావిత్రమ్మ ఫౌండేషన్) ఆధ్వర్యంలో సూర్యాపేటలో నిర్వహించిన బత్తాయి పండ్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... కరోనా వైరస్ నిర్మూలనకు వ్యాధి నిరోధకశక్తే మందన్నారు. అదేవిధంగా భౌతిక దూరం పాటిస్తూ వైరస్ లింక్ తెంపొచ్చన్నారు. వైరస్‌ను తట్టుకునే శక్తి విటమిన్ సి లో ఉందని నిపుణులు పొర్కొంటున్నారు. ఇటువంటి పోషకాలు ఉన్న బత్తాయి, నిమ్మలను తీసుకోవడం ద్వారా రోగ నిరోధకశక్తి పెంపొందించుకోవచ్చన్నారు. దాతలు ముందుకు వచ్చి పండ్ల పంపిణీ చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయమని కొనియాడారు. ఫౌండేషన్ నిర్వహకులు గుంటకండ్ల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక ప్రజలతో పాటు సూర్యాపేట పట్టణంలో పనిచేస్తున్న 1600 మంది ప్రభుత్వ ఉద్యోగులకు బత్తాయి పండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, కమిషనర్ రామంజుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పాలిత రాష్ట్రాల్లో ధాన్యం ఎలా కొనుగోలు చేస్తున్నారు?

అక్కడ ముందు తెలంగాణలో లాగా కొనమనండి
బిజెపి నేతల తీరుపై మారెడ్డి ఫైర్

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): బిజెపి పాలిత రాష్ట్రాల్లో ధాన్యం ఎలా కొనుగోలు చేస్తున్నారో చెప్పాలనిపౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయా రాష్ట్రాల్లో ఎక్కడా తెలంగాణ లాగా మొత్తం ధాన్యం కొనుగోళ్లు చేపట్టలేదన్నారు. దేశంలో ఒక్క తెలంగాణలో మాత్రమే రైతులు పండించిన మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో భారీగా పంట పండిందని, ఇదే సమయంలో కరోనావైరస్, లాక్‌డౌన్ వంటి క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడ్డాయని మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అయినా కూడా ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి ఏమాత్రం ఇబ్బంది కలగకుండా రాష్ట్రంలో పండిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలుచేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పౌరసరఫరాలసంస్థ కొనుగోళ్లు ప్రారంభించిందన్నారు. శుక్రవారం సిరిసిల్ల నియోజక వర్గంలో అడిషనల్ కలెక్టర్ అంజయ్య ఇతర అధికారులతో కలిసి నేరెళ్ల, నర్సింహుల పల్లి తదితర ప్రాంతాల్లో పలు కొనుగోలు కేంద్రాల్లో కొనసాగుతున్న పక్రియను ఆయన పరిశీలించారు.

ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లాక్‌డౌన్ వంటి క్లిష్టపరిస్థితుల్లోనూ సీఎం కేసీఆర్ రైతాంగానికి అన్ని విధాలా అండగా నిలిచి పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలుచేస్తున్న సమయంలో కొందరు దీక్షలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సరం ఇదే సమయంలో 4. 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేస్తే ఈసారి విపత్కర పరిస్థితుల్లోనూ 5200 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 13లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలుచేశామని అన్నారు. దీన్నిఅభినందించాల్సింది పోయి దీక్షలుచేయడం ఎంత వరకు సబబని ఆయన ప్రశ్నించారు. రైతుల కొన్న ధాన్యంలో తేమ, తాలు పేరుతో తరుగు తీస్తే ఆ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడానికి వెనుకాడబోమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ పండించిన ధాన్యాన్ని మొత్తం కొనడం లేదన్నారు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని కొంటున్నారా? అన్నవిషయం పై దీక్ష చేస్తున్న నాయకులు సమాధానం చెప్పాలన్నారు.

తెలంగాణలో కట్టుదిట్టంగా లాక్‌డౌన్ అమలు

పేదలను ఆదుకునేందుకు బియ్యం, నగదు పంపిణీ
ఉపాధి పథకాన్ని వ్యవసాయంలో విలీనం చేయాలి
కేంద్రమంత్రి తోమర్‌తో మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): దేశంలో అందరికంటే ముందే కరోనా వైరస్‌పై తెలంగాణ రాష్ట్రం అప్రమత్తమై లాక్‌డౌన్‌ను విధించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. లాక్‌డౌన్‌ను పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రమంత్రి నరేంద్ర తోమర్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ... తెలంగాణలో పకడ్బందీగా లాక్‌డౌన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా వైరస్ కట్టడికి అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. లాక్‌డౌన్ కాలంలో ప్రతి ఒక్కరికి 12 కిలోల బియ్యం, ఒక్కో కుటుంబానికి రూ.1500 ఇస్తున్నట్లు చెప్పారు. 6 లక్షల వలస కూలీలకు సైతం బియ్యం, నగదును అందజేస్తున్నట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కరోనా కష్టకాలంలో ముందుండి పోరాడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు రూ. 5 వేలు ప్రోత్సాహకంగా అందజేసినట్లు తెలిపారు. స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 50 లక్షలకు పైగా మాస్కులను తయారు చేయించి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధి పథకాన్ని వ్యవసాయంలో విలీనం చేయాలని కోరుతు సీఎం కేసీఆర్ ప్రధాని నరేంద్రమోదీకి ఇప్పటికే లేఖ రాశారన్నారు. ఇది రైతాంగానికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. వ్యవసాయ అనుబంధ పనులకు ఈజీఎస్‌ని వాడే వీలుంటుందని తద్వారా ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఏర్పడుతుందన్నారు. దీనిపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరారు. రాష్ట్రంలోని 12,548 గ్రామాల్లో 98 శాతం గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కొనసాగుతున్నాయన్నారు. 10 లక్షల మంది కూలీలు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారన్నారు. ప్రతీ గ్రామం నుంచి సగటున కనీసం 82 మందికి ఉపాధి కల్పించగలుగుతున్నట్లు మంత్రి తెలిపారు. ఉపాధి కూలీలకు సురక్షిత పనివాతావరణం కల్పిస్తున్నట్లు చెప్పారు. మాస్కులు, శానిటైజర్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వమే రైతుల నుంచి మొత్తం పంట దిగుబడులను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వమే నేరుగా ధాన్యం, మక్కలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ రఘునందన్ రావు, స్పెషల్ కమిషనర్ సైదులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కొవిడ్-19ను ఆయుర్వేదంతో నయం చేయొచ్చు.. ఆయుర్వేద నిపుణుడి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్25: ప్రపంచ మానవాళికి ప్రధాన ముప్పుగా పరిణమించింది కొవిడ్-19. ఇప్పటి వరకు లక్ష మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కరోనాతో బాధపడుతున్న వారిలో మరణాలు సంభవించే అవకాశాలే ఎక్కువ. మరోవైపు పలు దేశాలు కరోనా వైరస్ నియంత్రణకు అవసరమైన వ్యాక్సిన్ కనుగొనడంపై కేంద్రీకరించాయి. దీనికి ప్రత్యామ్నాయం ఉందా? అంటే ఆయుర్వేదంతో కరోనా వైరస్‌ను పూర్తిగా నయం చేయొచ్చు. వేల సంవత్సరాలుగా భారతదేశంలో ప్రత్యామ్నాయ ఔషధంగా ఆయుర్వేదం ఎంతో ప్రాచుర్యం పొందింది. కరోనా వైరస్ నియంత్రణకు ఆయుర్వేదం ఊరటనిస్తుందని శ్రీ వర్మ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధిపతి డాక్టర్ గౌతమన్ తెలిపారు. కరోనా సోకిన వారికి జ్వరం (కబా సురం) లక్షణాలు కనిపిస్తాయన్నారు.

కొవిడ్-19 లక్షణాలివే:

1. గొంతు నొప్పి.
2. నాలుకకు రుచి తెలియకపోవడం.
3. వాసన పసికట్టలేని దుస్థితి
4. దగ్గు
5. శ్వాసలో ఇబ్బందులు
6. ఛాతీలో, గొంతులో నొప్పి
7. డయేరియా
8. మనిషి శరీరంలో అత్యధిక వేడి
9. వెక్కిళ్లు
10. శరీరంలోని వివిధ అవయవాల్లో వాపు

కరోనా వైరస్ వల్ల జ్వరం తదితర లక్షణాలు బయటపడితే పలు సారూప్యతలు ఉంటాయి. ప్రస్తుత అల్లోపతి వైద్యానికి ప్రత్యామ్నాయంగా ఆయుర్వేద వైద్యం అందుబాటులో ఉందని శ్రీ వర్మ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధిపతి డాక్టర్ గౌతమన్ చెప్పారు. ఇన్ హలేషన్ అండ్ ఇంటర్నల్ మెడిసిన్‌గా దీని వాడొచ్చునన్నారు. కరోనా లక్షణాలతో జ్వరం వస్తే వైద్యుడి సలహా మేరకు సంబంధిత రోగుల వయస్సు, శరీర పరిస్థితులను బట్టి పలు ఆయుర్వేద సంప్రదాయ, సహజ మూలికలను వేడి నీటిలో వేసి ఆవిరి పట్టించాలని శ్రీ వర్మ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధిపతి డాక్టర్ గౌతమన్ వెల్లడించారు. దీనివల్ల రోగి గరిష్ఠంగా లబ్ధి పొందుతాడని చెప్పారు. ఊపిరితిత్తుల్లోనూ, నాసికా రంధ్రంలో కరోనా వైరస్ కల్పించిన ప్రతిబంధకాలను ఈ ఆయుర్వేద సంప్రదాయ, సహజ మూలికలతో కూడిన ఆవిరిని పూర్తిగా తొలగించి వేస్తుందన్నారు. కబా సురం (జ్వరం)/ కరోనా సోకిన వారికి ఆయుర్వేద మూలికలతో కూడిన కంజీని వారం పాటు ఇవ్వడం వల్ల పురోగతి సాధిస్తారని శ్రీ వర్మ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధిపతి డాక్టర్ గౌతమన్ తెలిపారు. కరోనాతోపాటు ఇతర వ్యాధులను ఆయుర్వేదంతో నయం చేయొచ్చునన్నారు.

కింద పేర్కొన్న ఆయుర్వేద ఉత్పత్తులను ఆరు నెలల నుంచి 12 నెలలు వాడాలి. అవేమిటో చూద్దాం:

1. చ్యవన్ ప్రాశ్
2. అగథియారాసాయన్
3. అదథోడైరాసాయన్
4. దాస్మూలారాసన్
5. అజ్మాంసారాశ్యాన్

అక్కడ ఆరోగ్య సేతు యాప్ ఉండాల్సిందే..!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: దేశ రాజధాని ఢిల్లీలో కరోనా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో అక్కడ లాక్‌డౌన్ ను మరింత కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలోకి రావాలంటే ఆరోగ్య సేతు యాప్ కంపల్సరీగా డౌన్‌లోడ్ చేసుకునేలా కఠిన నిబంధనలు తీసుకురావాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజల్ అన్నారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. దీనిపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోనప్పటికీ, ప్రభుత్వం కూడా దీన్ని అమలు చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. దీని ద్వారానైనా ప్రజలు అప్రమత్తమై కరోనా వ్యాప్తిని అరికట్టగలమని భావిస్తున్నారు. కరోనా అప్‌డేట్స్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య సేతు యాప్ తీసుకువచ్చింది. కరోనా గురించి ఇది అలర్ట్ చేయడంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కేసులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలు గురించి దీంట్లో ఉంటాయి. కాగా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 75 మిలియన్ల మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు అధికారులు చెప్పారు.

ఇబ్బందులు సృష్టిస్తే బ్లాక్ లిస్ట్‌లో పెడతాం

హైదరాబాద్, ఏప్రిల్ 25: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే రైస్ మిల్లర్లను బ్లాక్ లిస్ట్‌లో పెడతామని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మిల్లర్లను హెచ్చరించారు. నగరంలోని ఎర్రమంజిల్ పౌరసరఫరాలభవన్‌లో శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ప్రతి అంశాన్ని బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నరన్నారు. కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదేవిధంగా కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో పంటలు పరిశీలించినట్లు చెప్పారు. 1152, 1156 రకాలు సాగు చేయడం వల్ల అగ్గితెగులు, మెడ విరుపు కనిపిస్తుందన్నారు. ఇప్పటి వరకు 215 ధాన్యం కొనుగోలు కేంద్రాలకుగాను 206 కేంద్రాలు తెరిచినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో తేమ, తాలు, లారీలు, రవాణ, మిల్లర్ల సమస్యలు ఉన్నాయన్నారు. విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని అనడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

భూసేకరణ త్వరగా జరగాలి: కెటీఆర్

సిరిసిల్ల,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): భూసేకరణ వేగంగా జరగడానికి ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, ఫీడర్ చానల్ భూసేకరణ లక్ష్యాలను గ్రామాలవారీగా సాధించాలని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 9, 10, 11, 12 భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు.ప్రాజెక్టు నిర్మాణ పనులు, భూసేకరణ పనులు ఏకకాలంలో సాగాలని సూచించారు. మిగిలిన భూసేకరణకు కావాల్సిన నిధుల వివరాలు ఇవ్వాలని చెప్పారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి ప్రాజెక్టు ఫలాలు అందేలా చూడాలని, బటన్ నొక్కగానే జిల్లాలో చెరువులు నిండేలా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. రంగనాయకసాగర్ ద్వారా జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.

ఐటి కారిడార్‌లో సఫాయి కార్మికుల ఆందోళన

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో రోడ్లను ఊడ్చే మహిళా కార్మికులు ఆందోళన బాట పట్టారు. గత 15 ఏళ్లుగా ఐటీ కారిడార్‌లో పనిచేస్తున్నామని.. ఇప్పటి వరకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించలేదని అన్నారు. ఇప్పుడు టెండర్ అయిపోయిందని చెప్పి వెళ్లిపొమ్మంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా పనిచేసి.. జీహెచ్ఎంసీ పరిధిలోకి వస్తామని ఆశపడ్డామన్నారు. ఇప్పుడు ఒక్కసారిగా తమను తొలగించారని, రోడ్డునపడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే కాంట్రాక్టరు మారడంతో తమను పట్టించుకోవడం లేదన్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని మహిళా కార్మికులు కోరుతున్నారు.

బిజెపి నేతల తీరు దారుణం

ధాన్యం కొనుగోళ్లపై రాజకీయాలు మానాలి
కెసిఆర్ ముందు చూపుతోనే రైతులకు భరోసా
కేంద్రంతో పోరాడి పసుపు బోర్డు లాంటివి సాధించాలి
మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): బీజేపీ నేత బండి సంజయ్ దీక్షపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వ్యవసాయ ఉత్పత్తులను దేశంలో వందశాతం కొంటున్నది ఒక్క తెలంగాణ రాష్ట్రమే అని స్పష్టం చేశారు. ఎక్కడా ఎవరికి ఇబ్బంది లేకుండా లాక్‌డౌన్ ఉన్నా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సేకరిస్తున్నామని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లపై బీజేపీ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన మంత్రి నిరంజన్ రెడ్డి... బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడైనా తెలంగాణలో మాదిరిగా కొనుగోళ్లు జరుగుతున్నాయని నిరూపిస్తారా? అని రాష్ట్ర బీజేపీ నేతలకు సవాల్ విసిరారు. పిడుగులు పడటం, వర్షాలు రావడం ప్రకృతి సహజం అని, అది ఒక్క తెలంగాణకే పరిమితం కాదన్నారు. ఈ విషయంలో రైతులకు ఉన్న స్పష్టత బీజేపీ నేతలకు లేకపోవడం విచారకరం అన్నారు. పిడుగుల మీద వితండవాదం చేయడం బీజేపీ నేతల విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.సీఎం కేసీఆర్ ముందు చూపుతో గత ఆరేళ్లలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిల్వ సామర్థ్యం 25 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచారని కొనియాడారు. సాగునీటి రాకతో సాగువిస్తీర్ణం పెరుగుతుందని గ్రహించి.. కొనుగోలు కేంద్రాలు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల విషయంలో పూర్తి అవగాహనతో ఉందన్నారు. 12,500 గ్రామపంచాయతీలకు పంటల సాగును పరిగణనలోకి తీసుకొని 7077 ధాన్యం, 1027 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆమోదించామని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. మొత్తం 5187 ధాన్యం, 923 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. పంటల కోతలను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుకుంటూ పోవడం జరుగుతుందని చెప్పారు. పిడుగులు, అకాల వర్షాలకు రైతులు ఇబ్బందిపడడం అనేది విచారకరం అని పేర్కొన్నారు. దానిని రాజకీయం చేయడం బాధాకరమన్నారు. చనిపోయిన రైతు కుటుంబానికి భీమా సొమ్ము అందించడం జరిగిందని మంత్రి చెప్పారు. తడిసిన ధాన్యం, రంగుమారిన ధాన్యం కొంటున్నామని చెప్పారు. బీజేపీ నేతలు కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన ప్రయోజనాలు సాధిస్తే అదే వారు తెలంగాణకు చేసే పెద్ద మేలు అని మంత్రి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతుల పట్ల వారికి ప్రేమ, బాధ్యత ఉంటే పసుపు బోర్డు సాధించాలని సవాల్ విసిరారు. మద్దతు ధరకు పండిన పూర్తి పంటల కొనుగోలుకు అనుమతులు సాధించుకుని రావాలన్నారు. సాగునీరు, ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుభీమా పథకాలతో నైరాశ్యంలో ఉన్న తెలంగాణ రైతులలో ఆత్మవిశ్వాసం నింపింది టీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. అసలు తెలంగాణ తెచ్చుకున్నదే రైతుల సమస్యలను రూపుమాపేందుకు అన్నారు. తెలంగాణ రైతుబంధు పథకాన్ని ఆదర్శంగా తీసుకునే కేంద్రం ప్రధాని కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని రూపొందించి అమలు చేస్తోన్న విషయాన్ని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. అలాగేపండిన పంటను వందశాతం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమేనని నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలవారీగా పంట దిగుబడులను అనుసరించి కొనుగోలు కేంద్రాలను పెంచుకుంటూ పోతున్నట్లు తెలిపారు. తడిసిన ధాన్యం, రంగుమారిన ధాన్యాన్ని సైతం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు.

అద్దె వేధింపులు తగవు

-పెద్ద మనసుతో వాయిదా వేయాలి

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇళ్లలో అద్దెకుంటున్న వారి నుంచి యజమానులు కిరాయి వసూలు చేయరాదని ప్రభుత్వం ఆదేశించింది. మార్చి నుంచి 3 నెలల పాటు అద్దె అడగొద్దంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని అంతా పాటించాలని మంత్రి శ్రీనివాస యాదవ్ అన్నారు. అంతా సర్దుకున్నాక వాయిదాల పద్ధతిలో వసూలు చేసుకోవచ్చన్నారు. అద్దెకున్న వారిని వేదించవద్దని, కష్టకాలంలో వారికి అండగా ఉండాలని అన్నారు. కరోనా వైరస్ వ్యాపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కడివారు అక్కడే ఉండేలా లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. దీంతో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి వేతనాల చెల్లింపు సమస్యగా మారిందని వివరించింది. చాలా మంది అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారని, వారి నెలవారీ సంపాదనలో 40శాతం ఇళ్ల అ÷-దదెలకే పోతుందని పేర్కొన్నది. ప్రస్తుత కష్టకాలంలో వీరి నుంచి అద్దెలు వసూలు చేస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ దీనికి కట్టుబడి ఉండాలన్నారు. అద్దెలు చెల్లించలేదన్న కారణంతో నగరంలో ఎవరినీ బలవంతంగా ఇల్లు ఖాళీ చేయించరాదని మేయర్ బొంతురామ్మోమన్ కూడా సూచించారు. ఇల్లు ఖాళీ చేయిస్తే వారు సరిహద్దులు దాటడం లేదా మరో ఊరికి వెళ్తారని, కరోనా వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అన్నారు. 3 నెలల తర్వాత అద్దె బకాయిలను వాయిదాల పద్ధతిలో వసూలు చేసుకోవాలని సూచించారు. బలవంతంగా అద్దెలు వసూలు చేసినట్లు, ఇల్లు ఖాళీ చేయించినట్లు ఫిర్యాదులొస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాల్లో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీలు, హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు ఆరోపణలు వస్తే కఠినంగా ఉంటామన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

1హెచ్చరించిన తెలంగాణ పోలీస్ శాఖ

హైదరాబాద్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి నివారణకు దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించడంతో ప్రజలందరూ ఇండ్లకే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో చాలా మంది ప్రజలు ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను మోసం చేస్తూ నగదును తస్కరిస్తున్నారు. ఏటీఎం కార్డు నంబర్, ఓటీపీ చెప్పాలని' నమ్మించచడంతో పాటు 'కొంత నగదును గుగూల్ పే, ఫోన్ పే ద్వారా చెల్లించాలని నీలి రంగు లింకులను క్లిక్ చేయమని' అడుగుతున్నారు. వారు చెప్పినట్లు చేస్తే ఖాతాలో నగదు ఖాళీ అవుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. లాక్‌డౌన్ కారణంగా, డిజిటల్ లావాదేవీలు పెరిగాయి. ఇదే అదనుగా సైబర్ నేరస్థులు కొత్త ఎత్తుగడలతో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన పెంచుకొని తగుజాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలంగాణ స్టేట్ పోలీస్ ట్విటర్లో పేర్కొంది.

చేపలు పడుతూ చెరువులో పడి యువకుడి మృతి

వరంగల్,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): చేపలు పట్టేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన సంఘటన వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు మండలం పున్నేల్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై నర్సింహారావు, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పున్నేల్ గ్రామానికి చెందిన రావుల సంతోశ్ (22) తన తండ్రికి బదులుగా గురువారం ముదిరాజ్ కులస్తులతో కలిసి గ్రామ సమీపంలో ఉన్న గుండ్లకుంటలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అతడు చేపలు పడుతున్న ప్రాంతం లోతుగా ఉండడం, ఈత రాకపోవడంతో నీట మునిగిపోయాడు. అక్కడున్న సహచరులు గమనించి అతడిని కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించక మృతి చెందాడు.

విడతల వారీగా కూలీలు వెనక్కి

-యూపి సిఎం యోగి ఆదిత్యానథ్ నిర్ణయం

లక్నో,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ నేపథ్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చిక్కుకుపోయిన తమ కూలీలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి తిరిగి తెప్పించుకోనుంది. ఈ మేరకు యూపీ సీఎం యోగీ ఆదిత్యానాథ్ ప్రకటించారు. లాక్‌డౌన్‌పై సమీక్షా సమావేశంలో సీఎం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా వలస కూలీలను వెనక్కి తీసుకురానున్నట్లు చెప్పారు. వీరిని వెనక్కి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాల్సిందిగా అధికారులను యోగీ ఆదిత్యానాథ్ ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఒక్కసారిగా విధించిన లాక్‌డౌన్ నేపథ్యంలో వలస కూలీలు ఎక్కడికక్కడ చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. స్వస్థలాలకు చేరుకునేందుకు కాలినడకనే వందల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నారు. వ్యయభారాలు, ఆకలిదప్పుల విషయంలో వీరి బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి. వలస కూలీల వ్యథలపై స్పందించిన యూపీ ప్రభుత్వం ఈ మేరకు వారిని వెనక్కి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టింది.

రాజస్థాన్‌లో ఇబ్బంది పడుతున్న తెలుగు విద్యార్థులు

హైదరాబాద్, ఏప్రిల్ 25త: లాక్‌డౌన్‌తో రాజస్థాన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. నీట్, ఐఐటీ కోచింగ్‌కు వెళ్లి వివిధ వసతి గృహాల్లో విద్యార్థులు ఉంటున్నారు. లాక్‌డౌన్ కారణంగా సుమారు 200 మంది విద్యార్థులు అక్కడే చిక్కుకుపోయారు. లాక్‌డౌన్‌తో హాస్టళ్లు మూసివేశారని, అక్కడి నుంచి వెళ్లిపోవాలని అంటున్నారని వాపోయారు. బిస్కెట్లు తిని ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో కరోనా కేసులతో తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. కొన్ని రాష్ట్రాలు తమ విద్యార్థులను తిసుకువెళ్లాయి. సొం